ANN తెలుగు

WWW.MAHAADAILY.COM
మహా పత్రిక
శుక్రవారం, హైదరాబాద్, 12-09-2025
ఖమ్మం జిల్లా వార్తలు


## శిథిలావస్థకు చేరిన అనాసాగరం కాలువ బ్రిడ్జి

- ఆందోళనలో అన్నదాతలు, ప్రయాణికులు
- నూతన బ్రిడ్జి నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలి (ఎం) డిమాండ్



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 మహా:** మండలంలోని అనాసాగరం, ముదిగొండ మండలంలోని పమ్మి గ్రామాల మధ్య ఉన్న మంగాపురం మేజర్ కాలువ బ్రిడ్జి శిథిలావస్థకు చేరిన పట్టించుకోకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి ప్రభుత్వ అసమర్ధతకు అద్దం పడుతుందని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం గ్రామంలో రైతులు, గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాసాగరం, పమ్మి గ్రామాల మధ్య కాలువపై నిర్మించిన బ్రిడ్జి ద్వారా అటు ముదిగొండ మండలం పమ్మి వైపు నుండి నేలకొండపల్లికి వచ్చే వారికి ఇటు నేలకొండపల్లి మండలం అనాసాగరం నుండి పమ్మి, కమలాపురం, బాణాపురం, వల్లభి ద్వారా కృష్ణాజిల్లాలో ప్రవేశించేందుకు, చిరుమర్రి, లక్ష్మీపురం, వెంకటగిరి క్రాస్ రోడ్ ద్వారా ఖమ్మం చేరుకునేందుకు రైతులు, ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. గత కొంతకాలంగా బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడంతో బ్రిడ్జిపై నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్న రైతులు, ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఎప్పుడు కూలిపోతుందోనని బిక్కుబిక్కుమంటూ రాకపోకలు కొనసాగిస్తున్నారన్నారు. రెండు గ్రామాల మధ్య సుమారు నాలుగు కిలోమీటర్లమేరా నిర్మించిన బీటీ రహదారి సైతం గుంతల మయంగా మారడంతో రైతులు, ప్రయాణికులు నిత్యం నరకం చూస్తున్నారన్నారు. రహదారి అస్తవ్యస్తంగా మారడంతో అనేకమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రయాణికులు గాయాల పాలవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటేనే ప్రయాణికులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని నిత్యం భయంతో వణికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బ్రిడ్జి నిర్మాణంతో పాటు రహదారి నిర్మాణాన్ని చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత వర్షాలకు గ్రామంలో పారిశుధ్య లోపంతో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సైడ్ డ్రైన్లు సక్రమంగా లేకపోవడంతో ఇళ్ల మధ్య నీరు నిలిచిపోయి దోమలు, ఈగలుకు ఆవాసాలుగా మారుతున్నాయన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కలుషిత వాతావరణంతో ప్రజలు రోగాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ అవస్తలు పడుతున్నారన్నారు. తక్షణమే గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, లేనియెడల రైతులు, గ్రామస్తులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఎడ్ల తిరుపతిరావు, బొడ్డు మధు, పార్టీ శాఖ కార్యదర్శి నున్న మధుసూదన్ రావు, రైతులు గడిపూడి వెంకటేశ్వర్లు, బొడ్డు బాబురావు, రాయపాటి సత్యానందం, దోమల పుల్లారావు, బొడ్డు రాము, ముదిగొండ మండల నాయకులు ఎస్ కళ్యాణ్, కొండమీద రఘుపతి, పమ్మి శాఖ కార్యదర్శి ఎస్కె నాగులుమీరా, రాధారపు బాబు, కొండమీది నరేష్, రాయవరపు బుచ్చయ్య, రాయబారపు యేసు, చావా శ్రీనివాసరావు, సంగీతరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- డిసెంబర్ చివరి నాటికి అంగన్వాడీ కేంద్రాలు, జీపీ బిల్డింగ్స్ పూర్తి
- సాచురేషన్ పద్ధతిలో అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన
- ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష





**ఖమ్మం,మహా :** జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్, ట్రైబల్ వెల్ఫేర్, మున్సిపాలిటీ, వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనులపై క్షేత్ర స్థాయిలో చిన్న, చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. జిల్లాకు మంజూరైన 41 అంగన్వాడీ కేంద్రాల్లో 40, 101 గ్రామ పంచాయతీ భవనాల్లో 70 నిర్మాణంలో ఉన్నాయని, 30 జిపి బిల్డింగ్స్, 1 అంగన్వాడీ కేంద్రం నిర్మాణం పూర్తయిందని, పెండింగ్ పనులు వేగవంతం చేస్తూ డిసెంబర్ చివరి నాటికి జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 11 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ లలో 5 పూర్తి చేశామని, 4 నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాకపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని, ఫైల్ క్లియర్ చేసి త్వరగా టెండర్లు పిలవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మేర టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న 940 అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌళిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్. ద్వారా సాచురేషన్ పద్దతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలంలో మం జూరైన చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూట్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, అక్కడ విద్యుత్ స్తంభాలు, లైన్స్ తరలింపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి, మధిర, పాలేరు మొదలగు ప్రాంతాలలో వర్కింగ్ ఉమెన్ హాస్టల్ ఏర్పాటు సాధ్యాసాధ్యాలు పరిశీలించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఖమ్మం నగరం పరిధిలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పొరేషన్ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో చాలా కాలం నుంచి పనులు గ్రౌండ్ కాకుండా ఉన్న వాటిని రద్దు చేయాలని అన్నారు. ఆర్ అండ్ బి శాఖ పెండింగ్ పనులపై కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ అభివృద్ధి పనులపై అసిస్టెంట్ ఇంజనీర్లతో రెగ్యులర్ గా సమీక్ష నిర్వహించాలని, పనులు వేగవంతంగా జరిగితే సంబంధిత మంత్రులను సంప్రదించి బిల్లుల చెల్లింపులు పూర్తి అయ్యేలా కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. 50 సబ్ సెంటర్ పనుల్లో 38 పూర్తి చేశామని, వచ్చే నెల రోజుల వ్యవధిలో పెండింగ్ 12 సబ్ సెంటర్ పనులు పూర్తి చేసి వైద్య శాఖకు అప్పగించాలని అన్నారు. సిడిపి, ఎస్.డి.ఎఫ్, ఎంపి ల్యాడ్స్ క్రింద గతంలో మంజూరు చేసి గ్రౌండ్ కాని పనులను రద్దు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 80 శాతం పూర్తయిన అభివృద్ధి పనులపై దృష్టి పెట్టి త్వరగా పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. అభివృద్ధి పనుల బిల్లులు సమర్పించే సమయంలో ఇసుక చలాన్ తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఎం.ఐ.డి.సి. క్రింద చేపట్టిన ఖమ్మం జనరల్ ఆసుపత్రి టాయిలెట్ బ్లాక్స్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. క్రింద చేపట్టిన పనుల పురోగతిపై సమీక్షించి పలు సూచనలు చేశారు. టేకులపల్లి డైట్ కాలేజీ నిర్మాణ పనులు 70 శాతం పూర్తయ్యాయని, వీటికి అవసరమైన సవరణ అంచనా ఆమోదింపచేసుకొని మార్చి 2026 నాటికి పనులు పూర్తి కావాలని అన్నారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి అక్టోబర్ తర్వాత చెక్ డ్యాం పనులు ప్రారంభించాలని అన్నారు. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ సర్వే త్వరగా పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని అన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ సంబంధించి జీపి బిల్డింగ్స్ భూ సమస్య ఉన్నట్లయితే అక్కడ రద్దు చేసి మరో చోట ప్రతిపాదనలు అందించాలని అన్నారు. రఘునాథ పాలెం మండలంలో చేపట్టిన ఎస్టి హాస్టల్ 90 శాతం పూర్తయిందని, వీటి పెండింగ్ పనులు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఓ ఏ. శ్రీనివాస్, డిఆర్డీవో సన్యాసయ్య, డిడబ్ల్యుఓ రాంగోపాల్ రెడ్డి, ఎస్ఇ లు యాకోబు, వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి., ఇరిగేషన్, మునిసిపల్, మిషన్ భగీరథ, ట్రైబల్ వెల్ఫేర్ శాఖల ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంపదను ప్రతిఒక్కరూ భాధ్యతగా కాపాడుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అధికారులు



**ఖమ్మం, మహా :** అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ - వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు. అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి - వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు. అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు. అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీ చేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం దోపిడీపై సిబిఐ విచారణకు సిద్ధంగా ఉండాలి

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్



**మణుగూరు, మహా :** కాళేశ్వరం ప్రాజెక్టు దోపిడీపై నిజాయితీ ఉంటే సిబిఐ విచారణకు సిద్ధంగా రావాలని బిఆర్ఎస్ నేతలకు మణుగూరు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పీరినాకి నవీన్ సవాల్ విసిరారు. గురువారం ప్రజా భవన్ లో కాంగ్రెస్ పార్టీ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సిబిఐ విచారణ అనగానే భయపడటమేంటి..?, 7 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా తెలంగాణను మార్చింది ఎవరు..?, శాసనసభకు కమిషన్ రిపోర్టు రాకుండా అడ్డుకున్నది మీరే కదా.. అంటూ ప్రశ్నించారు. మేడిగడ్డ వద్ద నీరు నిల్వ చేయొద్దని నిపుణుల సంస్థ ఎన్డిఎస్ఏ స్పష్టంగా హెచ్చరించినప్పటికీ, మాజీ సీఎం కేసీఆర్ వ్యక్తిగత నిర్ణయాలతో లక్షల కోట్లు దోచుకున్నారని, నాసిరకం నిర్మాణాలు కారణంగా ప్రాజెక్టు బీటలు వారి కుంగిందని ఆరోపించారు. నిజాయితీ ఉంటే ప్రజల ముందే సిబిఐ విచారణ ఎదుర్కోండి, హైకోర్టుకి పరుగులు పెట్టకండని సూచించారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజాదరణ పొందిన కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకుని పబ్లిసిటీ కోసం చేస్తున్న ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో త్యాగాలు చేయని వారు ఇప్పుడు నైతిక విలువల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ పాలనతో సంతృప్తిగా ఉన్నారనీ, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను ప్రజలు బొంద పెట్టబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు శివ సైదులు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, మైనారిటీ అధ్యక్షుడు ఎండి రహీం, మండల నాయకులు టీవి సుబ్బారెడ్డి, పాతూరి వెంకన్న, గాండ్ల సురేష్, చింతల కృష్ణ, మహబూబ్, కటుకూరి శ్రీను, యువజన నాయకులు పల్లం నాగేశ్వరరావు, ఏనిక దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు యూనిట్ ను సందర్శించిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం



**జూలూరుపాడు, సెప్టెంబర్ 11, (మహా) :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి గారి ప్రీతం మండల కేంద్రంలోని దళిత బందు పథకం ద్వారా నిర్వహిస్తున్న దుకాణాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా దుకాణ నిర్వాహకులు మోదుగు రామకృష్ణ ను ఆయన అభినందించారు. అనంతరం కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో దళిత జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ తంబర్ల పుల్లారావు (ఐ న్యూస్) ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగీలా నాయక్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు రామకృష్ణ, మెంతుల కృష్ణ, పోతురాజు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**మణుగూరు, మహా :** జాతీయ ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో టి శ్రీనివాసరావుకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వేపాకుల శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే బడ్జెట్ ను కుదించి కూలీల పొట్ట కొడుతోందని విమర్శించారు. పని ప్రదేశాలలో ఫోటోలు తీసే పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మండుటెండల్లో చేతులు కాలి బొబ్బలు బొబ్బలు వచ్చేలా పనిచేసిన కూలీలకు నేటికి వేతనాలు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఉపాధి కూలీలు మూడు నెలలుగా వేతనాలు లేక అర్ధాకలితో పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం గమనించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు పిట్టల నాగమణి, లక్ష్మణరావు, బోడ నాగమణి, శైలజ, కళ్యాణి, వాసవి, రవి తదితరులు పాల్గొన్నారు.

## పేకాట దందా బట్టబయలు

**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో నమ్మదగిన సమాచారం ఆధారంగా సిఐ నాగబాబు తన సిబ్బందితో పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. గురువారం సాయంత్రం సుమారు 4.30 గంటల ప్రాంతంలో తోగ్గూడెం సమ్మక్క - సారలమ్మ గుడి వద్ద గల ఓ ఫంక్షన్ హాల్‌లో 15 మంది వ్యక్తులు పేకాటలో మునిగి తేలుతుండగా పోలీసులు రంగంలోకి దిగారు. ఈ దాడిలో రూ. 1,69,520 నగదు, రెండు కార్లు, ఆరు మోటార్ సైకిళ్లు, 15 సెల్‌ఫోన్లు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పేకాట ఆడుతున్న 15 మందిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సిఐ నాగబాబు మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి జూద వ్యసనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇటువంటి అసాంఘిక చర్యలు ఎక్కడైనా చోటు చేసుకుంటే ప్రజలు సమాచారం అందించి సహకరించాలని అన్నారు. ఈ ఘటన మణుగూరు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు.

## దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక వైద్యశిబిరం



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11 (మహా) :** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ప్రపంచ బధిరుల దినోత్సవం సందర్భంగా, బాబు క్యాంప్, కొత్తగూడెంలో ఉన్న భవిత సెంటర్లో మూగ,చెవిటి పిల్లలకు గురువారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏం. రాజేందర్ మాట్లాడుతూ, వైకల్యం అనేది ఒక ఘటన మాత్రమే కానీ సమస్య కాదనే విషయం పట్ల, సమా జాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. లక్ష్యాన్ని సాధించడంలో మరియు ఉన్నత శిఖరాలను అధిరోహించడంలో వైక ల్యం అడ్డురాదని తెలిపారు. దివ్యాంగు లకు ప్రత్యేక చట్టం ఉందని అందులో వారికి ఉండాల్సిన హక్కుల ను పొందు పరిచారని తెలిపారు. అంగవైకల్యం వారికి శాపం కాదని ప్రభుత్వం వారికి కావలసిన కనీస సౌకర్యాలను కల్పించా ల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగ న్యాయమూర్తి తెలిపారు. దివ్యాంగులు స్వతంత్రంగా జీవించడా నికి కావలసిన అన్ని సహాయ సహకారా లు తల్లిదండ్రులు అందించేలా చూడా లని, అలా స్వతంత్రంగా జీవించగలిగి నప్పుడు వారిలో ఆత్మవిశ్వాసం అలవడుతుందని అన్నారు. ముగ్గురు బదిరి పిల్లలకు వినికిడి పరికరం ను డిస్టిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సహాయం తో న్యాయమూర్తి పిల్లలకు ఇచ్చారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి నుండి ఇ. ఎన్. టీ స్పెషలిస్ట్ డాక్టర్ షఫీన్, మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్స్ పిల్లలకు వైద్య సదుపాయం ను అందించారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఎం హెచ్ జయలక్ష్మి, డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత లేనిన, ఎంఈఓ బాలాజీ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, భవిత సెంటర్ సిబ్బంది, స్టాఫ్ నర్స్ మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ పర్యటన



**కారేపల్లి, మహా :** మండలంలో వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ గురువారం విస్తృతంగా పర్యటించారు. కొత్తూరు తండా గ్రామానికి చెందిన మాజీ వార్డు మాలోత్ సఖ్య తల్లి మాలోత్ కోమటి దశదిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలతో నివాలర్పించారు. మొట్లగూడెం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ గడపర్తి శ్రీను ఇటీవల మరణించడంతో వారి చిత్ర పటానికి పూలతో నివాలర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాజుమల్లాయిగూడెం గ్రామానికి చెందిన నున్నా కాంతయ్య అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. చీమలపాడు గ్రామానికి చెందిన కట్టెకోల రాంబాయి దశదిన కర్మకు హాజరై వారి పటానికి పూలతో నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, మాజీ సర్పంచ్ లు మాలోత్ కిషోర్, బాణోత్ శంకర్, నాయకులు అజ్మీర వీరన్న, ఆజ్మీరా బిక్కు లాల్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పొలాగాని శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి నరేంద్ర, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 మహా :** వన మహోత్సవం కార్యక్రమం ను విజయవంతంగా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని బుద్దారం-రాయగూడెం రహదారి వెంట వన మహత్సోవంలో భాగంగా నాటుతున్న మొక్కలను పరిశీలించారు. అనంతరం కొంగర, కట్టుకాచారం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల ను పరిశీలించారు. లబ్దిదారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు...ఇందిరమ్మ ఇళ్ల ను శర వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ లక్ష్యం ను నెరవేర్చేందుకు లబ్దిదారులు వేగవంతంగా చేపట్టాలని అన్నారు. గ్రామాలలో రహదారి కి ఇరువైపులా మొక్కలను నాటాలని సూచించారు. నాటిన ప్రతీ మొక్కకు కంచెను ఏర్పాటు చేయాలని సూచించారు. వాటి సంరక్షణ విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పారిశుద్ధ్యం పనులు యుద్ధప్రాతిపధిక ను చేపట్టాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ టీఏ. గోపి, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్స్ పెంపు కోసం ప్రభుత్వం తో తేల్చుకుంటాం



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 11 మహా :** పెన్షన్స్ పెంపు సాధన కోసం ప్రభుత్వం తో తాడో పేడో లేల్చుకుంటామని ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ తోళ్ల సురేష్ హెచ్చరించారు. తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి ని విజయంతం చేయాలని కోరుతూ... మండల కేంద్రంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. సీఎం రేవంత్రెడ్డి ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మేనిఫోస్టోలో అమలు చేసిన విధంగా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొస్తామని అన్నారు. పెన్షన్స్ పెంచుతామని చెప్పి ఓట్లు వేయించుకుని మోసం చేస్తున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చి 21 నెలలు గడస్తున్న రేవంత్రెడ్డి పట్టించుకోవటం లేదని అన్నారు. ఈ నెల 15 న స్థానిక తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమం ను చేపట్టినట్లు తెలిపారు. ఈ ముట్టడి కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పొట్టపింజర బాలస్వామి, తోళ్ల వెంకన్న, రాయబారపు గురవయ్య, శ్రీను, రామదాసు, గుండెపొంగు శ్రీకాంత్, కుక్కల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో..

# ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

**● మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11 (మహా) :** యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. పాల్వంచ (నవభారత్) కె ఎస్ ఎం ఇంజినీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు, జీవిత లక్ష్యంపై మాత్రమే ఉండాలని, నిషేధిత గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు, యువత ఆకర్షితులు కావద్దని జిల్లా అన్నారు. గంజాయి, డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత జిల్లానే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికి అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం, చెడు స్నేహితులు, సన్నిహి తుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని సూచించారు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత, విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారి పై కేసులు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా విద్యార్థులు ఎవరైనా ర్యాగింగ్ నకు పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు ఎన్నో రకాలుగా అమాయకుల ఖాతాల్లో నుండి నగదును కాజేస్తున్నారని, ఎప్పటికప్పుడు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగియుండి తమ చుట్టుప్రక్కల వారికి కూడా అవగాహనా కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వినియోగించేటప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ జగన్మోహన్ రావు మరియు పాల్వంచ ఎస్సై సుమన్, కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అటవీశాఖ అమరవీరులకు ఎమ్మెల్యే నివాళి



**సత్తుపల్లి, సెప్టెంబర్ 11: మహా :** పట్టణ పరిధిలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీశాఖ అమరవీరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తీవ్రవాది గంధపు చెక్కల దొంగ వీరప్పన్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఐ.ఎఫ్.ఎస్(ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్)అధికారి శ్రీనివాస్ మరణానికి గుర్తుగా అటవీశాఖ అమరవీరుల సంస్కరణ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. కాంగ్రెస్ నాయకులు దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా అడవులకు నిలయమని వాటి పరిరక్షణలో అటవీ శాఖ అధికారులు చేస్తున్న కృషి వెలకట్టలేనిదని అభివర్ణించారు. అక్రమార్కుల నుండి అడవిని రక్షించడంలో ప్రాణాలను సైతం పణంగా పెట్టిన అటవీ శాఖ అధికారులకు నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయి అటవీ శాఖ సిబ్బంది విధులలో అవరోధాలను ఎదుర్కోవడానికి ఉపయోగపడేలా రైన్ కోట్స్, టార్చ్ లైట్స్, వాటర్ బాటిల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డి.ఎఫ్.ఓ వాడపల్లి మంజుల, ఎఫ్.ఆర్.ఓ స్నేహలత, సత్తుపల్లి వ్యవసాయ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, డి.ఆర్.ఓ పిచ్చేశ్వరరావు, డి.ఆర్.ఓ రామ్ సింగ్, డి.ఆర్.ఓ శ్రీను, ఎఫ్.ఎస్.ఓ నాగరాజు, ఎఫ్.ఎస్.ఓ అరుణ్, ఎఫ్.ఎస్.ఓ నరసింహారావు, పీట్ ఆఫీసర్లు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయిధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి



**తల్లాడ, సెప్టెంబర్11 (మహా) :** తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీసులో పార్టీ మండల కమిటీ సమావేశం మన్నేపల్లి రామారావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాచర్ల భారతి గారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం మట్టి మనుషులు జరిపిన చారిత్రక పోరాటంలో 4000 మంది మరణించారని అట్టి పోరాటాన్ని నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం బిజెపి పార్టీ ఆ పోరాటాన్ని మతకోణంలో హిందూ ముస్లిం పోరాటంగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తుందని నైజాముకు వ్యతిరేకంగా ముద్దం మొహినిద్దీన్ షేక్ బందగి సోయబుల్లాఖాన్ లాంటి ముస్లింలు వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడారని నాటి పోరాటంలో స్థానిక జమీందారులైన రెడ్లు వెలమలతో పోరాడిన తెలంగాణ తొలి అమరుడు కొమరం భీమ్ అని అన్నారు విసునూరు రామచంద్రారెడ్డి లాంటి జమీందారులతో భీమ్ రెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యం చిట్యాల (చాకలి) ఐలమ్మ లాంటివారు కమ్యూనిస్టు పార్టీ తరపున అనేకమంది పోరాడి జెళ్ళ శిక్ష అనుభవించారని నాటి పోరాటాన్ని నెహ్రూ సైన్యాలు అణచివేసి అనేకమంది కమ్యూనిస్టు నాయకులను జైల్లో పెట్టించిందని చిత్రహింసలకు గురిచేసిందని అన్నారు నైజాముకు రాజప్రముక్ బిరుదునిచ్చి సత్కరించిందని తమ్మినేని సుబ్బయ్య బోడెపుడి వెంకటేశ్వరరావు లాంటి ఉద్దండలను జైల్లో పెట్టించిందని అన్నారు సెప్టెంబర్ 17న ఆనాటి పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని రాజకీయ పార్టీలు రకరకాల పేర్లతో చరిత్ర ను వక్రీకరించే ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు ఈనెల 17న భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మంలో జరిగే సాయుధ పోరాట వారోత్సవ సభకు సిపిఎం అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ ఎం,ఏ బే,బీ హాజరవుతున్నారని ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని యూరియా కొరతను తీర్చి రైతుల పంటలను కాపాడాలని ఒకవైపు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతుంటే ప్రభుత్వాల ప్రణాళిక లేని కారణంగా వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించటం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర దేశీయ అంతర్జాతీయ పెట్టుబడిదారులకు వ్యవసాయ రంగాన్ని కట్టబెట్టే కుట్ర జరుగుతుందని భూమికి రైతులకు దూరం చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం యూరియాను రైతులకు అందించటం లేదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ప్రతిపక్షాలను కలుపుకొని పోరాటం చేయటంలో లోపం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, డివిజన్ కార్యదర్శి శీలం సత్యానారాయణ రెడ్డి, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు, నల్లమోతు మోహన్ రావు, పులి కృష్ణయ్య, కళ్యాణ కృష్ణయ్య, సేలం పకీరమ్మ, సత్తనపల్లి నరేష్, ఆదోని జీవరత్నం, షక్ నన్నేసాహెబ్, షేక్ మస్తాన్, ఐలూరి రామిరెడ్డి, కట్టా దరగయ్య, పేరసాని వెంకటయ్య కర్లకంత శ్రీనివాస్ రావు మేడి, బిక్షం, చావా సతీష్ అనుమోలు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో గ్రామసభ



**చింతకాని, సెప్టెంబర్ 11 ( మహా) :** మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో గ్రామ సభను నిర్వహించారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల అమలు గురించి చర్చించారు. గ్రామంలో బ్లీచింగ్ నిర్వహించాలని గ్రామస్తులు కోరగా గ్రామపంచాయతీ కార్యదర్శి తప్పనిసరిగా బ్లీచింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీ కార్యదర్శి పనితీరుపై గ్రామస్తులు సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బి .చిరంజీవి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కనపర్తి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, మండల టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ ,డివిజన్ సిపిఎం కమిటీ సభ్యులు ఆలస్యం రవి ,సీనియర్ జర్నలిస్ట్ నన్నక అప్పారావు, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్, సిపిఎం నాయకులు కందరబోయిన కొండలరావు, ఐకేపీ సీసీ భాస్కర్, విఓఏ లు గురిజాల. విక్టోరియా, హెప్సిబా, మందశిరీష, అంగన్వాడీ టీచర్ పడిశాలసుజాత, గ్రామ పంచాయతీ సిబ్బంది దేశబోయినకొండలు, కంభం పద్మ, భహాటం. ఫణిరాజు, కందిమళ్ళబుచ్చిబాబు, మందరాజ్కుమార్, తురకవెంకటేష్, పడిశాలగో తదితరులు పాల్గొన్నారు.

## సెంట్రల్ మెడికల్ స్టోర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11 (మహా) :** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, రామవరం మాత శిశు ఆరోగ్య కేంద్రంలోని సెంట్రల్ మెడికల్ స్టోర్ ను గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్టోర్‌లో నిల్వ ఉంచిన ఔషధాల లభ్యత, నాణ్యత, గడువు తేదీ, ఆసుపత్రులకు సరఫరా ప్రక్రియలను పరిశీలించారు. రోగులకు అవసరమయ్యే ఔషధాలు ఎల్లప్పుడూ సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గడువు ముగిసిన మందులను తక్షణమే తొలగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. తనిఖీ సందర్భంగా సెంట్రల్ మెడికల్ స్టోర్ సిబ్బంది కలెక్టర్ దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు. ప్రధాన రహదారి నుండి స్టోర్‌కు వచ్చే రహదారి మరమ్మత్తులు చేయాలని, స్టోర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, మందుల నిల్వ రాకులు, బరువైన బాక్సులు ఎత్తడానికి అవసరమైన యంత్రాలను సమకూర్చాలని కోరగా స్పందించిన కలెక్టర్ అవసరమైన అన్ని సదుపాయాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. స్టోర్‌లోని ఒక హాల్ ఫ్లోరింగ్ పనులు పెండింగ్లో ఉన్న విషయాన్ని ఆయన గమనించారు. ఈ పనులను పూర్తిచేయడానికి అవసరమైన వ్యయంపై తక్షణమే నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించి, ఫ్లోరింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి వాడుకలోకి తేవాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మెడికల్ స్టోర్ల సమర్థవంతమైన నిర్వహణ అత్యంత కీలకమని, అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు. మందులు కొరత రాకుండా సంబంధిత అధికారులు అవసరమైన ఇండెంట్లు సకాలంలో పంపించాలి, ప్రతి రోగికి అవసరమైన ఔషధాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రతి అధికారికి, సిబ్బందికి ప్రజా ఆరోగ్యం అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని, వైద్య రంగంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట సీనియర్ ఫార్మసీ అధికారి శారద, ఫార్మసిస్ట్ అధికారి రామచందర్, సెంట్రల్ మెడికల్ స్టోర్స్ సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సీఐటీయూ ఓపెన్ బ్యాలెట్ ఓటింగ్‌కి విశేష స్పందన



**మణుగూరు, మహా :** సింగరేణి కార్మికుల సొంత ఇంటి కలను నెరవేర్చడంతో పాటు, 25 ముఖ్య డిమాండ్ల సాధన కోసం సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ బ్యాలెట్ ఓటింగ్ కు మణుగూరులో కార్మికుల నుంచి విశేష స్పందన లభించింది. గురువారం ఉదయం 6 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగగా, కార్మికులు యూనియన్ లకు అతీతంగా పెద్ద సంఖ్యలో హాజరై ఓటు వేశారు. ఈ ఓటింగ్‌లో ఓసీ– 2, ఓసి– 4, కెపియుజి, జియం కార్యాలయం, ఏరియా వర్క్‌షాప్ సహా మైన్స్, డిపార్టుమెంట్ల కార్మికులు చురుకుగా పాల్గొన్నారు. సింగరేణి లాభాల్లో 35 శాతం వాటా, సొంతింటి పథకం, పెర్క్‌పై ఇన్కమ్ టాక్స్ మినహాయింపు, పని స్థలాలు, నివాస ప్రాంతాల్లో సమస్యల పరిష్కారం వంటి అంశాలపై కార్మికులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు వల్లూరు వెంకటరత్నం, కార్యదర్శి మాచారపు లక్ష్మణరావు ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, సిఐటియు సీనియర్ నాయకుడు నెల్లూరి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు సత్రపల్లి సాంబశివరావు, ఏఐసిఎఫ్ ఆల్ఇండియా కమిటీ సభ్యులు ముత్యాల సుమన్, నల్లెల విల్సన్, రైతు సంఘం మండల అధ్యక్షుడు బొల్లం రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నైనారపు నాగేశ్వరరావు, ముజఫర్, కిరణ్, రాములు తదితరులు ఓపెన్ బ్యాలెట్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సొంతింటి పథకం అమలు చేయాలని బ్యాలెట్ ఓటింగ్ విజయవంతం



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11 (మహా) :** సింగరేణి వ్యాప్తంగా సిఐటియు నిర్వహిస్తున్న సొంత ఇంటి పథకం అమలు కోసం బ్యాలెట్ ఓటింగ్ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సొంత ఇల్లు కావాలని కోరుకుంటున్నారని సింగరేణి కాలరేస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈరోజు పివికే గనిలో నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్ లో సింగరేణి బొగ్గు బావుల వద్ద ,అధికారుల కార్యాలయాల వద్ద గని కార్మికులు పాల్గొని అధిక అధిక సంఖ్యలో కార్మికులు అధికారులు పాల్గొన్నారన్నారు. యాజమాన్యం నిరంకుశంగా ఈ కార్యక్రమం అమలు జరగకుండా ఉండడానికి క్రింద సాయి అధికారులకు గేటు బయటనే నిర్వహించాలని ఎన్ని ఆంక్షలు విధించి ఆదేశాలు జారీ చేసినప్పటికీ కార్మికులు దీనిని పూర్తిగా విస్మరిస్తూ ఓటింగ్లో పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు , సింగరేణి కోల్ బెల్ట్ ఏరియా ప్రభుత్వ ప్రజాప్రతినిధులు సొంతింటి పథకం అమలు చేస్తామని హామీలు ఇచ్చినప్పటికీ ఏమాత్రం కూడా చిత్త శుద్ధితో వ్యవహరించలేదని దీనికి నిదర్శంగా గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలలో ఉన్న కార్యకర్తలు ఓటింగ్లో పాల్గొన్నారని తెలిపారు. కార్మికుల అభిప్రాయాన్ని మరో మారు సింగరేణి యాజమాన్యం దృష్టికి ప్రజా ప్రతినిధులకు ఈ ఓటింగ్ ద్వారా కార్మికులు ఏమి కోరుకుంటున్నారో వారి అభిప్రాయాన్ని ఈనెల 15వ తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద ఫలితాన్ని బహిరంగ పరుస్తామని ఆయన అన్నారు. అన్నారు. కొత్తగూడెం ఏరియాలో అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో బ్యాలెట్ ఓటింగ్ విజయవంతమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై వెంకటేశ్వరరావు, ఎలగొండ శ్రీరామమూర్తి, గడల నరసింహారావు, లిక్కి బాలరాజు, భూక్యా రమేష్, కార్తిక్ , సంపత్, బాలరాజు, నందిపాటి రమేష్, పి.వి. లక్ష్మీనారాయణ, , ఆనందరావు, సునావత్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీను కలిసిన సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ డిఎస్పీ అశోక్



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 11 (మహా) :** ఇటీవల డిఎస్పీగా పదోన్నతి పొందిన బి.అశోక్ ఈ రోజు జిల్లా సైబర్ క్రైమ్స్ కో–ఆర్డినేషన్ సెంటర్ డిఎస్పీగా భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజును ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

## కాలనీలను సందర్శించిన డిపిఓ ఆశాలత



**తల్లాడ అక్టోబర్, 11, ( మహా) :** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీ గత కొన్నేళ్లుగా చిన్నపాటి వర్షం పడినా నీటమునిగిపోవడం, కాలనీ గృహాలలో నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ సమస్యను పరిష్కరించేందుకు అన్నారుగూడెం గ్రామ భాజపా నాయకుడు ఆపతి వెంకట రామారావు ఆధ్వర్యంలో కాలనీవాసులు పలుమార్లు జిల్లా కలెక్టర్ ని కలసి వినతిపత్రాలు అందించారు. స్పందించిన కలెక్టర్ గురువారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి ఆశాలత ఎస్సీ కాలనీని సందర్శించారు. కాలనీవాసులు, గ్రామ పెద్దలు తమ సమస్యలను నేరుగా వివరించారు. ఈ సందర్భంగా డిపిఓ కీలక సూచనలు చేశారు. గ్రామంలోని ఎన్ఎస్పీ కాలువకు ఇరువైపులా సరిహద్దులు గుర్తించాలి, కాలువ మొత్తానికి ఇరువైపులా సిమెంట్ లైనింగ్ కోసం అంచనా సిద్ధం చేయాలనీ ఆదేశించారు. కాలువలకు ఇరుప్రక్కలా మురుగునీరు వెళ్ళే డ్రైనేజ్ సౌకర్యం ఏర్పాటు చేయాలి కాలనీలో కూడా శాశ్వత డ్రైనేజ్ సౌకర్యం ఏర్పాటు చేయాలి. ఈ సమస్య శాశ్వత పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ తో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో తల్లాడ మండల ఎంపీడీవో సురేష్, ఎన్ఎస్పిఏఈ ఆయేషా, మండల అధికారులు, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, రమేష్, గ్రామ ప్రముఖులు ఆపతి వెంకట రామారావు, తుమ్మలపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ ధర్నా



**మణుగూరు, మహా :** పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం పార్టీ కార్యాలయం నుంచి పెద్ద ఎత్తున ప్రదర్శనగా తాసిల్దార్ కార్యాలయం వరకు చేరుకొని కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య మాట్లాడారు. రాష్ట్రంలో పేద ప్రజలందరికీ ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మరిచిందన్నారు. మండల పరిధిలో గుర్తించిన ప్రభుత్వ స్థలాలను పరిరక్షించి వాటిని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ రేషన్ షాపుల ద్వారా 18 రకాల వస్తువులను సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎన్ నాగేశ్వరరావు, రేపాకుల శ్రీనివాస్, సత్రపల్లి సాంబశివరావు, పిట్టల నాగమణి, మాచార లక్ష్మణరావు, పల్లె చంద్రయ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సందర్శించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం, మహా :** ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్వహణను పరిశీలించెందుకు ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి, ట్రాఫిక్ నిర్వహణలో ఉన్న సవాళ్లను మరియు అవకాశాలను గురించి చర్చించారు. ముఖ్యంగా నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి మరియు ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలని అన్నారు. రద్దీ ప్రాంతాలలో ట్రాఫిక్ సిబ్బందిని అధనంగా నియమించాలని అన్నారు. ముఖ్యంగా నిత్యం ప్రజల మధ్య వుండి బాధ్యతలు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులు ప్రజలతో వివాదాలకు పోకుండా మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని అన్నారు. అదేవిదంగా ఎంఫోర్సమెంట్ పై దృష్టి పెట్టాలని అదేశించారు. బాడీవార్మ్ కెమెరాలు ఉపయోగించాలని సూచించారు. సిసిటివి కెమెరాల విస్తరణ, ట్రాఫిక్ సమస్య, సంఘటన సమయంలో ప్రతిస్పందన, జరిమానాల వసూలు, ట్రాఫిక్ పరికరాలపై సమీక్ష జరిపారు. అదేవిదంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో భాగంగా వ్యక్తిగత సంస్థలు మరియు మునిసిపల్ కార్పొరేషన్ అధికారుల సమన్వయంతో సరైన పార్కింగ్ స్థలాలను గుర్తించాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాల పార్కింగ్ మరియు నిర్వహణను పరిశీలించారు. ఇది కాకుండా, ఇతర ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులపై చర్చించారు.

Follow: @ANNTELUGU
12-09-2025
ANN తెలుగు
# మహా పత్రిక
శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 279 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## హైదరాబాద్‌కు హైస్పీడ్ కనెక్టివిటీ

**బెంగళూరు, చెన్నై, అమరావతికి హైస్పీడ్ రైళ్లు**

రైల్వే అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష

రీజనల్ రింగ్ రోడ్డు పక్కనే రింగ్ రైలు మార్గం నిర్మాణం

**హైదరాబాద్, మహా :** తెలంగాణ రాష్ట్రంలో రైల్వే నెట్‌వర్క్‌ను బలోపేతం చేసే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కీలక అడుగులు వేస్తున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను దేశంలోని ఇతర ప్రధాన నగరాలతో అనుసంధానించే మూడు హైస్పీడ్ రైలు మార్గాల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది.

మిగతా 2లో

టాప్ న్యూస్

### ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఒక్కో ఓటుకు రూ.20 కోట్లు
- బీజేపీపై బీఎంసీ సంచలన ఆరోపణలు
- మహిళా ఎంపీ సహా ఐదుగురు ఎంపీలు క్రాస్ ఓటింగ్



02

### కేటీఆర్ నీకు నీతి ఎక్కడిది?
- మంత్రి సీతక్క ఫైర్



02

### హన్సికకు కోర్టులో షాక్
- విచారణ ఎదుర్కోవాల్సిందే..



08

SRI GOLD
TRUSTED GOLD BUYERS
బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 1,10,290 |
| 22 క్యారెట్ | 1,01,100 |
| సిల్వర్ (కేజీ) | 1,30,000 |


# ఇళ్ల హీరో

## పొంగులేటి శ్రీనివాసరెడ్డి సక్సెస్

**సవాల్‌గా మారిన ఇళ్ల పథకాన్ని సక్సెస్ చేసిన సమర్థుడు**

పథకం అమలుపై ప్రజల హర్షం

మచ్చలేకుండా విధానాలు.. అద్భుతంగా అమలు

ఎంపికలో.. బిల్లుల్లో.. అంతటా పారదర్శకత

సీఎం రేవంత్ సహా కేబినెట్ సహచరుల అభినందనలు

(కంది రామచంద్రారెడ్డి)

రాజకీయాల్లో పరిస్థితులు చాలా మందికి అవకాశాలు ఇస్తాయి. వాటిని నిలబెట్టుకుని నిజాయితీగా ప్రజలకు మేలుచేసిన వారే జనం గుండెల్లో నిలిచిపోతారు. తెలంగాణ రాజకీయాల్లో విలక్షణ రాజకీయనేతగా, పరిణతితో వ్యవహరించే నేతగా పేరున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రిగా తన సమర్థత చాటుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇళ్ళకోసం పదేళ్ళుగా కళ్ళు కాయలుకాయేలా ఎదురుచూసిన వారి నిరీక్షణకు తెరదించడమే కాక, ప్రత్యర్థులు కూడా మెచ్చేలా ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రూపొందించి అమలుచేస్తున్న ఘనత పొంగులేటిదే. అందుకే పొంగులేటిని ప్రజలు హీరోగా కీర్తిస్తున్నారు. ఇళ్ళమంత్రికి జేజేలు పలుకుతున్నారు. తన ముఖంలో ఎపుడూ కనిపించే చెదరని చిరునవ్వు ప్రజల మోములోనూ కనిపించాలనే కోరికతో రాజకీయాలనే సేవగా, దీక్షగా చేస్తున్న పొంగులేటి ఇళ్ళ పథకంతో పేదల జీవితకాల కోరిక తీరుస్తున్నాడు. డబుల్ బెడ్ రూం ఇళ్ళ చిక్కులు, బడ్జెట్ సమస్యలు.. పదేళ్ళుగా ప్రజల ఎదురుచూపుల నేపథ్యంలో.. ఇళ్ళ పథకాన్ని గాడిలో పెట్టడం, ప్రజలను మెప్పించడం అంత ఆషామాషీ కాదు. పొంగులేటి కృషి , పథకం అమలులో పారదర్శకత ప్రశంసలందుకుంటోంది.

వివరాలు 2లో




## 4 గంటల్లో 17 సెం.మీ. వర్షం

**అల్లాడిన మెదక్ ప్రజలు**

హైదరాబాద్‌లో దంచికొట్టిన భారీ వర్షం

ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు జలదిగ్బంధంలో నేషనల్ హైవే

14వరకు దంచుడే.. దంచుడు.. అలర్ట్ గా ఉండాలని సీఎం ఆదేశం

ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు జలదిగ్బంధంలో జాతీయరహదారి



**హైదరాబాద్, మెదక్- మహా:** రాష్ట్రవ్యాప్తంగా వానలు దంచికొడుతుండగా, ప్రజలు అల్లాడుతున్నారు. హైదరాబాద్ ను వర్షం అతలా కుతలం చేసింది. ఈనెల 14 దాకా వర్షాలు బారీగా ఉండనుండడంతో అధికారులు అలర్ట్ గా ఉండాలని సీఎం ఆదేశించారు. మెదక్ జిల్లాలో వర్షం బీభత్సం సృష్టించింది. 4 గంటల వ్యవధిలో 17 సెంటీమీటర్ల అతి భారీ వర్షం కురిసింది. ఆర్‌డీఓ కార్యాలయం వద్ద 176 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా రాజ్‌పల్లిలో 132 మిల్లీమీటర్లు మేర కురిసింది. అటు కుల్చారం, పాతూర్, హవేలీఘన్‌పూర్, ఎల్దుర్తి, రామాయంపేట్‌లో భారీ వర్షపాతం నమోదు అయింది. మెదక్ పట్టణంలో అతి భారీ వర్షం కురిసింది.

మిగతా 2లో



05

### కుప్పకూలిన ఆదిలాబాద్ కలెక్టరేట్ బిల్డింగ్

నిజాం కాలం నాటి భవనం



### కేసీఆర్‌కు బిగ్ షాక్

**కవితకు చింతమడక గ్రామస్తుల ఆహ్వానం**

**హైదరాబాద్, మహా:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఆమె తండ్రి కేసీఆర్ సొంత ఊరు నుంచి ఆహ్వానం వచ్చింది. చింతమడకలో సెప్టెంబర్ 21న జరిగే ఎంగిలిపూల బతుకమ్మకు రావాలని ఆ గ్రామస్తులు గురువారం ఆమెను ఆహ్వానించారు.

మిగతా 2లో

## గొర్రెల స్కామ్‌లో కీలక పరిణామం

**పలువురికి ఈడీ నోటీసులు**

ఈ నెల 19న విచారణకు రావాలని ఆదేశం

**హైదరాబాద్, మహా:** గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరుకావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది.

మిగతా 2లో



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

**కేంద్ర కమిటీ సభ్యుడు సహా 10మంది నక్సల్స్ మృతి**

**వరంగల్, మహా:** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. గరియాబాద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10మంది నక్సల్స్ మృతి చెందారు. వారిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు మనోజ్ అలియాస్ మోదెం బాలకృష్ణ, ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రమోద్ యారఫ్ పాండు సహా కీలక సభ్యులు ఉన్నట్లు తెలుస్తోంది.

మిగతా 2లో



## అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలం

**ఆరు గ్యారంటీల్లేవు.. జాబ్ క్యాలెండర్ లేదు**

ఆర్థికవ్యవస్థ అస్తవ్యస్థం.. బిజెపి చీఫ్ రామచందర్ రావు విమర్శలు

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల తర్వాత అన్ని రంగాల్లో విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 100 రోజుల్లో నెరవేరుస్తామని చెప్పి 22 నెలలు గడిచిన వాటి ఊసే లేదన్నారు. గురువారం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడారు.

మిగతా 2లో






### నాలుగున్నర ఎకరాలకు 3.5 వేల కోట్లు
- ముంబైలో ఖరీదైన స్థలం కొనుగోలు చేసిన ఆర్బీఐ
- ఈ ఏడాది భూమి కొనుగోళ్లలో ఇదే రికార్డు

02

### అమెరికాలో దారుణం

తుపాకీ హింసపై మాట్లాడుతుండగానే

**ట్రంప్ అనుచరుడి హత్య**
- ఉటా యూనివర్సిటీలో బహిరంగ సభలో ఘటన
- కిర్క్ మృతిని ధ్రువీకరించి, నివాళులర్పించిన డొనాల్డ్ ట్రంప్
- దేశవ్యాప్తంగా పెరుగుతున్న రాజకీయ హింసపై ఆందోళన

వివరాలు 3లో

# ఇళ్ళ హీరో

## పొంగులేటి శ్రీనివాసరెడ్డి సక్సెస్

### సవాల్ గా మారిన ఇళ్లపథకాన్ని సక్సెస్ చేసిన సమర్థుడు

పథకం అమలుపై ప్రజల హర్షం.. మచ్చలేకుండా విధానాలు.. అద్భుతంగా అమలు

ఎంపికలో.. బిల్లుల్లో.. అంతటా పారదర్శకత

ముఖ్యమంత్రి రేవంత్ సహా కేబినెట్ సహచరుల అభినందనలు

(కంది రామచంద్రారెడ్డి)

రాజకీయాల్లో పరిస్థితులు చాలా మందికి అవకాశాలు ఇస్తాయి. వాటిని నిలబెట్టుకుని నిజాయితీగా ప్రజలకు మేలుచేసిన వారే జనం గుండెల్లో నిలిచిపోతారు. తెలంగాణ రాజకీయాల్లో విలక్షణ రాజకీయనేతగా, పరిణతితో వ్యవహరించే నేతగా పేరున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రిగా తన సమర్థత చాటుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇళ్ళకోసం పదేళ్ళుగా కళ్ళు కాయలుకాయేలా ఎదురుచూసిన వారి నిరీక్షణకు తెరదించడమే కాక, ప్రత్యర్థులు కూడా మెచ్చేలా ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రూపొందించి అమలుచేస్తున్న ఘనత పొంగులేటిదే. అందుకే పొంగులేటిని ప్రజలు హీరోగా కీర్తిస్తున్నారు. ఇళ్ళమంత్రికి జేజేలు పలుకుతున్నారు. తన ముఖంలో ఎపుడూ కనిపించే చెదరని చిరునవ్వు ప్రజల మోములోనూ కనిపించాలనే కోరికతో రాజకీయాలనే సేవగా, దీక్షగా చేస్తున్న పొంగులేటి ఇళ్ళ పథకంతో పేదల జీవితకాల కోరిక తీరుస్తున్నాడు. డబుల్ బెడ్ రూం ఇళ్ళ చిక్కులు, బడ్జెట్ సమస్యలు.. పదేళ్ళుగా ప్రజల ఎదురుచూపుల నేపథ్యంలో.. ఇళ్ళ పథకాన్ని గాడిలో పెట్టడం, ప్రజలను మెప్పించడం అంత ఆషామాషీకాదు. పొంగులేటి కృషి, పథకం అమలులో పారదర్శకత ప్రశంసలందుకుంటోంది. తెలంగాణ ప్రభుత్వం విజయవంతమైన పథకాలు అమలుచేయడంలో ఆయన పాత్ర స్పష్టమవుతోంది. ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ళప్రారంభోత్సవంలో పొంగులేటి శ్రీనన్న సమర్థుడు కాబట్టే ఈ శాఖ అప్పగించామని, చిన్న రిమార్క్ లేకుండా అద్భుతంగా పేదోళ్ళకు ఇళ్ళు కట్టిస్తున్నాడంటూ స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సమక్షంలో అభినందించారు.

**సక్సెస్ కు కేరాఫ్**

పొంగులేటి అంటే సక్సెస్ కేరాఫ్ అని అనేక సందర్భాల్లో రుజువైంది. ప్రజలు శ్రీనన్న అంటూ ప్రేమగా పిలుచుకునే ఆయన ఆధునిక రాజకీయాల్లో ప్రత్యేకం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డేరింగ్ అండ్ డాషింగ్ లీడర్ గా పేరున్న పొంగులేటి శ్రీనన్న అసెంబ్లీ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోనే ఓ ఎట్రాక్షన్ గా మారారు. ఇపుడు మంత్రిగా ధరణి దరిద్రాన్ని వదిలించడంలో, ప్రజల కల ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని పట్టాలెక్కించడంలో ఆయన మార్క్ పనితీరు కనబడుతోంది. ఇందిరమ్మ పథకం ప్రారంభించేముందు, పథకం సవాళ్ళు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన పథకం, ఉమ్మడి రాష్ట్రంలో చేపట్టిన ఇళ్ళపథకం అన్నింటినీ అధ్యయనం చేసి, సమీక్షించి.. ఎలాంటి చర్చకు, విమర్శకు తావులేకుండా కొత్త విధానాలతో ఇందిరమ్మ గైడ్ లైన్స్ రూపొందించారు. పథకం అమలువిధానంపై ప్రజలు కూడా సంతోషంగా చెబుతున్నారు. తాము ఏదైనా తప్పుచేసినా, కొలతలు సరిగా లేకున్నా.. సిస్టమ్ ఆటోమెటిక్ గుర్తుపట్టి, నిబంధనల ప్రకారం లేకుంటే ఇళ్ళే రద్దయిపోతున్నాయని ప్రజలు చెబుతున్నారు.

**రూ.22 వేల కోట్లు ఖర్చు చేసి 4.5 లక్షల మందికి**

ఒక్క ఏడాదిలోనే ఈ పథకానికి రూ.22 వేల కోట్లు ఖర్చు చేసి 4.5 లక్షల మంది పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం శ్రమిస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రతిష్టాత్మక గృహ నిర్మాణ కార్యక్రమం, గరీబులకు సొంత ఇల్లు కల్పించేందుకు లక్ష్యంగా అమలవుతోంది. ఈ పథకం ద్వారా ప్రతి లబ్ధిదారుకు రూ. 5 లక్షల





ఆర్థిక సహాయం అందజేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకున్న లబ్దిదారుల కళ్ళల్లో సంతోషం చూసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా లబ్దిదారుల కళ్ళల్లో ఈ తృప్తి కోసమే తాము రాజకీయాల్లోకి వచ్చామన్నారు. మొత్తం 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా మొదటి విడత ప్రారంభించబడింది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల కేటాయించబడ్డాయి. ఇప్పటివరకు 3.68 లక్షల ఇళ్లకు మంజూరులు జారీ చేయబడ్డాయి, అందులో 2లక్షల ఇళ్ళ నిర్మాణాలు ప్రారంభంకాగా, బిల్లుల చెల్లింపు కూడా పారదర్శకంగా జరుగుతోంది.

**పారదర్శకంగా..**

ఇంటి నిర్మాణం ప్రారంభించిన ప్రతి సోమవారం నాడు లబ్ధిదారులకు నేరుగా నగదు విడుదల చేస్తున్నారు. ప్రతి విడత నిర్మాణం పూర్తి అయిన తర్వాత, లబ్ధిదారులకు రూ. 1 లక్ష నుంచి రూ. 1.75 లక్షల వరకు చెల్లిస్తున్నారు. అలాగే, నిర్మాణానికి కావాల్సిన మట్టి, సిమెంట్, ఇసుక వంటి పదార్థాలను సబ్సిడీ ధరలతో లభ్యమయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. గృహ నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులకు నెల రోజుల వ్యవధిలో నిర్మాణం ప్రారంభించాలని సూచించారు, లేకపోతే వారి కేటాయింపు రద్దు చేయబడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం పథకం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతున్నట్లు కనిపిస్తోంది. నిర్మాణం ప్రారంభించిన ఇళ్ల సంఖ్య, నిధుల విడుదల, మరియు లబ్ధిదారుల స్పందన ఆధారంగా పథకానికి మంచి స్పందన లభిస్తోంది. అక్కడక్కడా చిన్నచిన్న సమస్యలున్నా.. ఇందిరమ్మ పథకం మాత్రం మూడు శంఖుస్థాపనలు.. ఆరు ప్రారంభోత్సవాలు అన్నట్లు గ్రామాల్లో పండుగకళతో కళకళలాడుతోంది.

**మెటీరియల్ పైనా..**

తెలంగాణలో సొంత స్థలం ఉన్నా.. ఆర్థిక స్తోమత లేక ఇల్లు కట్టుకోలేకపోతున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఆశాజనకంగా మారింది. ఈ పథకం కింద లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. నిర్మాణ సామగ్రి ధరల పెరుగుదల కారణంగా ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు సర్కార్ మరో సానుకూల నిర్ణయం తీసుకుంది. పెరుగుతున్న సిమెంట్, స్టీల్ ధరల దృష్ట్యా ప్రభుత్వం.. మరో ముందడుగు వేసింది. సిమెంట్, స్టీల్ ధరలు ఇటీవల గణనీయంగా పెరగడంతో నిర్మాణ ఖర్చు పేదలకు భారంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి, ఈ కీలక నిర్మాణ సామగ్రిని లబ్ధిదారులకు తక్కువ ధరలకే అందించేందుకు పూనుకుంది. ఇందుకోసం రాష్ట్ర స్థాయిలో ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రస్థాయిలో ఈ కమిటీకి చైర్మన్‌గా , జిల్లాల స్థాయిలో కలెక్టర్లు కమిటీ చైర్మన్‌లుగా వ్యవహరిస్తారు. ఈ కమిటీ సిమెంట్, స్టీల్ వంటి పదార్థాలకు ఒక నిర్దిష్ట ధరను నిర్ణయించి.. అదే ధరకు లబ్ధిదారులకు అందేలా పర్యవేక్షిస్తుంది. దీనివల్ల మధ్యవర్తుల దోపిడీకి చెక్ పడుతుంది. ప్రజలు అధిక ధరలు చెల్లించాల్సిన అవసరం లేకుండా ఊరట లభిస్తుంది. ఇలాంటి అనేక కార్యక్రమాలు పకడ్బందీగా ప్రభుత్వం గమనిస్తూ వేగంగా పథకం ముందుకు సాగేందుకు దోహదం చేస్తోంది. జీఎస్టీ తగ్గుదలతో స్టీల్ సిమెంట్ రేట్ల ధరలు తగ్గనున్న నేపథ్యంలో పథకం ఫలాలు మరింత వేగంగా లబ్దిదారులకు చేరే అవకాశముంది.

# 4 గంటల్లో 17 సెం.మీ. వర్షం

## అల్లాడిన మెదక్ ప్రజలు

హైదరాబాద్‌లో దంచికొట్టిన భారీ వర్షం

ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు జలదిగ్బంధంలో నేషనల్ హైవే

14వరకు దంచుడే.. దంచుడు.. అలర్ట్ గా ఉండాలని సీఎం ఆదేశం

(మొదటిపేజీ తరువాయి)

పట్టణంలోని రోడ్లు అన్నీ చెరువులను తలపిస్తూ జలమయం అయ్యాయి. వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా వరద నీరు చేరింది. మెదక్‌లోని గాంధీనగర్ కాలనీ, సాయినగర్ కాలనీ వెంకట్రావు నగర్ కాలనీ, ఫతే నహర్ కాలనీ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.

**చెరువులా ఎల్బీనగర్ నేషనల్ హైవే**

హైదరాబాద్ నగర ప్రజలను వర్షాలు వదలడం లేదు. ఇటీవల కురిసిన కుంభవృష్టి నుంచి తేరుకోకముందే బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో జీహెచ్ఎంసీ పరిధిలో భారీ వర్షం పడింది. గురువారం మధ్యాహ్నం నుంచి పలు ప్రాంతాల్లో వర్షం మూడు గంటలకు పైగా దంచికొట్టింది. ఎల్బీనగర్, వనస్థలిపురం, హయత్‌నగర్‌తో పాటు అబ్దుల్లాపుర్ మెట్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రామోజీ ఫిల్మ్ సిటీ పరిసర ప్రాంతాల్లో కుండపోత వర్షం పడింది. సుమారు గంటన్నర పాటు కురిసిన భారీ వర్షంతో 10.4 సెం.మీ. వర్షపాతం నమోదైంది. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. తార్నాక, ఓయూ క్యాంపస్, లాలాపేట్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్ ప్రాంతాల్లో భారీ వర్షం పడింది. భారీవర్షంతో ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు జాతీయ రహదారి వరదనీటితో మునిగిపోయింది. ట్రాఫిక్‌కు ఎక్కడికక్కడ అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు కాలనీల్లో వరద నీరు రహదారులను ముంచెత్తింది. అటు పంజాగుట్ట, అమీర్‌పేట్, మియాపూర్, కొండాపూర్‌లోనూ భారీవర్షం ముంచెత్తింది.

**భారీ వర్షా ల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి : అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం**

**హైదరాబాద్, మహా:** నగరంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పురాతన ఇళ్లలో ఉన్న వారిని



ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వాగులపై ఉన్న లోతట్టు కాజ్‌వేలు, కల్వర్టుల నుంచి నీటి ప్రవాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండి పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు.

**ఎల్లో అలర్ట్ జారీ :**

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పలు ప్రాంతాల్లో ఈ నెల 14 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గురువారం, శుక్రవారం ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో వచ్చే మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు వెల్లడించారు. పలు జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల జిల్లాలకు భారీ వర్ష సూచన ఉంది.

# గొర్రెల స్కామ్‌లో కీలక పరిణామం

## పలువురికి ఈడీ నోటీసులు

### ఈ నెల 19 న విచారణకు రావాలని ఆదేశం

(మొదటిపేజీ తరువాయి)

మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు మేర మోసం చేసినట్టు ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది.

**రూ.700 కోట్ల కుంభకోణం..**

గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అక్రమాలను మనీ లాండరింగ్ కేసుగా ఈడీ విచారణకు స్వీకరించింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన గొర్రెల పంపిణీ పథకంలో చోటుచేసుకున్న అక్రమాలపై ఏసీబీ విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. గొర్రెల కొనుగోళ్ల పేరిట రూ.700 కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ కేసులో పెద్దఎత్తున డబ్బు చేతులు మారడం, ఇతర రాష్ట్రాలకూ లింకు ఉండడంతో ఈడీ రంగంలోకి దిగింది. పథకానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలంటూ ఇప్పటికే గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్యకు హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయం లేఖ రాసింది. జిల్లాల వారీగా లబ్ధిదారుల వివరాలు, అడ్రస్, కాంటాక్ట్ సెల్ నంబర్లు, బ్యాంకు ఖాతా నంబరు, బ్యాంకు పేరు, బ్రాంచి పేరు తదితర వివరాలను ఇవ్వాలని కోరింది. జిల్లాలవారీగా లబ్ధిదారులకు గొర్రెలు అమ్మిన యజమానుల పూర్తి వివరాలు కూడా సమర్పించాలని స్పష్టం చేసింది. గొర్రెలు, మేకల సహకార అభివృద్ధి సంస్థకు సంబంధించిన ఏ బ్యాంకు ఖాతా నుంచి నిధులు బదిలీ చేశారు.. బ్యాంకు బ్రాంచి వివరాలు ఏమిటి.. జిల్లాలవారీగా లబ్ధిదారులు తమ వాటా ధనాన్ని ఏ బ్యాంకు ఖాతా నుంచి ఏ బ్యాంకు ఖాతాకు జమ చేశారు.. ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీలు, రవాణా చేసిన వాహనాలు, గొర్రెల యూనిట్ల వివరాలు కూడా ఇవ్వాలని కోరింది.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటిపేజీ తరువాయి)

మైన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఛత్తీస్‌గఢ్, ఒడిశా సరిహద్దు అటవీ ప్రాంతంలో కూబింగ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలకు గురువారం మధ్యాహ్నం మావోయిస్టులు తారసపడ్డారు. బలగాలను చూడగానే మావోయిస్టులు కాల్పులకు దిగారు. వెంటనే అప్రమత్తమైన భద్రత బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో పదిమంది మావోయిస్టులను బలగాలు హతమార్చాయి. మృతుల్లో మనోజ్‌తో పాటు ఒడిశా రాష్ట్ర కమిటీ సభ్యుడు పాండు కూడా మృతి చెందినట్లు తెలుస్తోంది. ఘటనాస్థలంలో పెద్ద సంఖ్యలో ఆయుధాలను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో వరంగల్ ఘన్‌పూర్‌కు చెందిన మనోజ్ మృతి చెందినట్లు బలగాలు గుర్తించాయి. మనోజ్‌ను బాలన్న, రామచందర్, భాస్కర్ అనే పలు పేర్లతో పిలుస్తారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న మనోజ్‌పై రూ.2 కోట్ల వరకు రివార్డు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో మనోజ్ చురుకుగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర కమిటీలో కీలక సభ్యుడైన మనోజ్ మృతి మావోయిస్టులకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది.

# అన్ని రంగాల్లో కాంగ్రెస్ విఫలం

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ నాయకులు విదేశీ పర్యటనల ప్రయాణ, ఫ్లైట్ ఖర్చులు వృథా చేయడం తప్ప తెలంగాణకు ఒరగబెట్టింది గుండుసున్నా అని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా దిగజారిపోయిందని, సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు వెళ్లి రాష్ట్రానికి రూ. 70 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని, మలేషియా, సింగపూర్ పర్యటనలకు వెళ్లి రూ. 10 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొస్తామన్నారని మరి ఆ పెట్టుబడులు ఏమైనట్లు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ ఒక్క ప్రాజెక్ట్‌ను కూడా సక్రమంగా ప్రారంభించలేదు. జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వ్యవస్థ, భద్రతా చర్యల్లో విఫలమైంది. రేవంత్‌పరిపాలనకు పక్షవాతం వచ్చిందన్నారు. కాంగ్రెస్ నాయకులు కేంద్రం మెడలు వంచుతామని విమర్శలు చేస్తున్నారు. అసలు కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను, మోసాన్ని ప్రజల గ్రహించారు. వాస్తవ పరిస్థితులను గుర్తు చేసుకుని కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధిచెబుతారు. గ్రూప్ 1 పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ నిర్వహించిన మెయిన్స్ పరీక్షల్లో పరీక్షా ప్రక్రియలో గందరగోళాలు, నిర్వహణలో లెక్కలేనన్ని అవకతవకలు జరిగాయని హైకోర్టు తేల్చింది. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఇప్పటివరకు ఒక్క పరీక్షను కూడా సరిగ్గా నిర్వహించలేకపోయారని ఇది వారి అసమర్థతను చూపుతోందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.




# కేసీఆర్‌కు బిగ్ షాక్

## కవితకు చింతమడక గ్రామస్తుల ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

బంజారాహిల్స్‌లోని జాగృతి కార్యాలయానికి గురువారం చింతమడక గ్రామస్తులు పెద్దసంఖ్యలో వచ్చి కవితలో భేటీ అయ్యారు. గ్రామంలో జరిగే బతుకమ్మ సంబరాలకు హాజరుకావాలని పిలిచారు. బతుకమ్మకు నా సొంత ఊరుకు పిలవడం చాలా సంతోషంగా ఉందని కవిత ఆనందం వ్యక్తం చేశారు. గొప్ప ఉద్యమకారుడిని కన్న గొప్ప ఊరు మా చింతమడక అంటూ.. ఆమె చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఆమె చింతమడక నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాయని అన్నారు. చింతమడకలో బతుకమ్మ ఆడిన రోజులు ఇంకా కండ్ల ముందే ఉన్నాయని ఆమె అన్నారు. ఈ సమయంలో మీరంతా వచ్చి తనకు ధైర్యం ఇచ్చారని కవిత అన్నారు.

# హైదరాబాద్‌కు హైస్పీడ్ కనెక్టివిటీ

## బెంగళూరు, చెన్నై, అమరావతికి హైస్పీడ్ రైళ్లు

రైల్వే అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష

రీజనల్ రింగ్ రోడ్డు పక్కనే రింగ్ రైలు మార్గం నిర్మాణం



హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, అమరావతి నగరాలకు ఈ బుల్లెట్ రైలు కారిడార్లను నిర్మించేందుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో పాటు ఇతర కొత్త రైల్వే లైన్ల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రైల్వే శాఖకు చెందిన ముఖ్య ఇంజనీర్లు సైతం పాల్గొన్నారు. హైదరాబాద్ చెన్నై, హైదరాబాద్ బెంగళూరు హైస్పీడ్ రైలు మార్గాలకు సంబంధించిన అలైన్‌మెంట్లను అధికారులు ఇప్పటికే ఖరారు చేశారు. హైదరాబాద్ చెన్నై మార్గం కాజీపేట మీదుగా కాకుండా నార్కట్‌పల్లి, సూర్యాపేట, కోదాడ మీదుగా వెళ్ళేలా ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఈ సమావేశంలో ఆదేశించారు. ఈ మార్గంలో తెలంగాణ పరిధిలో దాదాపు 6 నుంచి 7 స్టేషన్లు ఉండే అవకాశం ఉంది. ఇక హైదరాబాద్‌బెంగళూరు హైస్పీడ్ మార్గాన్ని ప్రతిపాదిత నాగ్‌పూర్ హైదరాబాద్‌బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు సమాంతరంగా నిర్మించనున్నారు. దీనికి సంబంధించి మూడు రకాల అలైన్‌మెంట్లను సిద్ధం చేయగా, రాష్ట్రంలో 4 నుంచి 5 స్టేషన్లు ఏర్పాటు కావొచ్చని అంచనా వేస్తున్నారు.

**అమరావతి మార్గంపై కొనసాగుతున్న కసరత్తు**

మరోవైపు, హైదరాబాద్ అమరావతి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు సమాంతరంగా హైస్పీడ్ రైలు మార్గాన్ని కూడా నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. దీనిపై ప్రస్తుతం కేంద్రం పరిశీలిస్తోంది. ఈ రైలు మార్గంపై కేంద్రం వైఖరి, రైల్వే శాఖ అభిప్రాయాలను సీఎం రేవంత్ రెడ్డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు, రీజనల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) పక్కనే రీజనల్ రింగ్ రైలు మార్గాన్ని నిర్మించాలని నిర్ణయించారు. ఇందుకు ఆర్ఆర్ఆర్ పొడవునా 45 మీటర్ల వెడల్పుతో భూమి అవసరమని రైల్వే అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. సమీక్షలో ఈ అంశాలతో పాటు వికారాబాద్ కృష్ణా, డోర్నకల్ గద్వాల, కల్వకుర్తి మాచర్ల వంటి కొత్త రైల్వే లైన్లపైనా సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. వీలైనంత త్వరగా ప్రాజెక్టులపై స్పష్టతకు రావాలని, అనంతరం రాష్ట్రం తీసుకోబోయే చర్యలపై కేంద్రానికి, రైల్వే శాఖకు స్పష్టత ఇస్తే ప్రాజెక్టులో పురోగతి ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు.

# కామారెడ్డికి రూ. కోటి నిధులు

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

**కామారెడ్డి, మహా:** కామారెడ్డి జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలకు లింగంపేట మండలం కుర్దులో హైలెవల్ వంతెన తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. ప్రజల రాకపోకలకు అంతరాయం కలగకుండా డైవర్షన్ రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.కోటి నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కామారెడ్డి జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇటీవల సీఎం రేవంత్ పర్యటించారు. కరీంనగర్‌కామారెడ్డిఎల్లారెడ్డి ప్రధాన రహదారి పై లింగంపల్లి కుర్దు గ్రామ శివారులో దెబ్బతిన్న వంతెనను సీఎం పరిశీలించారు. ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోందని.. డైవర్షన్ రోడ్డు అత్యవసరమని రేవంత్ దృష్టికి స్థానిక ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు తీసుకెళ్లారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రూ.కోటి నిధులు మంజూరు చేసింది. త్వరలోనే డైవర్షన్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని ఆర్‌అండ్‌బీ డీఈ నారాయణ తెలిపారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఒక్కో ఓటుకు రూ.20 కోట్లు

## బీజేపీపై టీఎంసీ సంచలన ఆరోపణలు

### మహిళా ఎంపీ సహా ఐదుగురు ఎంపీలు క్రాస్ ఓటింగ్

**మహా:** ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ పై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సంచలన ఆరోపణలు చేసింది. అధికార బీజేపీ తన అభ్యర్థిని గెలిపించుకునేందుకు అక్రమాలకు పాల్పడిందని టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఒక్కో ఓటుకు రూ. 20 కోట్లు ఇచ్చి ఇండియా కూటమి ఎంపీలను కొనుగోలు చేసిందని మండిపడ్డారు. కూటమి ఐక్యతను ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఓ మహిళా ఎంపీ దెబ్బ తీశారని ఆయన ఆరోపించారు. ఆప్ అధ్యక్షుడు అర్వింద్ కేజ్రీవాల్ ను విమర్శించే సదరు ఎంపి బహిరంగంగానే బీజేపీకి మద్దతు తెలిపారని, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఇండియా కూటమి కట్టుబాటును తుంగలో తొక్కారని అభిషేక్ బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ మహిళా ఎంపీ సహా మొత్తం ఐదుగురు ఎంపీలు క్రాస్ ఓటింగ్ కు పాల్పడ్డారని, ఇండియా కూటమి అభ్యర్థిని కాదని ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్ కు ఓటేశారని



అన్నారు. ఈ క్రాస్ ఓటింగ్ కారణంగానే ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థికి భారీ మెజారిటీ లభించిందని అభిషేక్ వ్యాఖ్యానించారు. చెల్లకుండా పోయిన ఓట్లను పరిగణనలోకి తీసుకున్నా కనీసం ఐదు నుంచి ఏడుగురు ఎంపీలు క్రాస్ ఓటింగ్ కు పాల్పడ్డట్లు అర్థమవుతోందని, వారికి బీజేపీ నుంచి రూ.15 నుంచి రూ.20 కోట్ల వరకు ముట్టిందని అభిషేక్ బెనర్జీ ఆరోపించారు.

# కేటీఆర్ నీకు నీతి ఎక్కడిది?

## మంత్రి సీతక్క ఫైర్

**హైదరాబాద్, మహా:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు. రాజ్యాంగ ఉల్లంఘన చేసి కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలను చేర్చుకున్న నువ్వు ఇవ్వాళ కోర్టుకు వెళుతున్నావా. కేటీఆర్ నీకు నీతి ఎక్కడిది అని ప్రశ్నించారు. రాజీనామా చేయకుండానే మీ పార్టీలోకి చేర్చుకున్న ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కూడా ఇచ్చారని అన్నారు. తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డిని మీ పార్టీలోకి



చేర్చుకుని మంత్రి పదవులు ఇవ్వలేదా అని అడిగారు. మీకు దమ్ముంటే అప్పుడు మీ పార్టీలో జాయిన్ అయి ఇప్పుడు పదవిలో ఉన్న ఎమ్మెల్యేలను రాజీనామా చేయమను అంటూ సవాల్ చేశారు. ఫిరాయింపులపై కోర్టుకు వెళ్లే అర్హత మీకు లేదని అన్నారు. 2014, 2018లో భయపెట్టి, బెదిరించి టార్చర్ చేసి సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీలను మీ పార్టీలోకి తీసుకోలేదా అని నిలదీశారు. యూట్యూబ్‌లు పెట్టుకుని పెయిడ్ ఆర్టిస్టులతో మాట్లాడించిన మాత్రాన తమకు ఏమీ కాదన్నారు.

# నాలుగున్నర ఎకరాలకు 3.5 వేల కోట్లు

### ముంబైలో ఖరీదైన స్థలం కొనుగోలు చేసిన ఆర్బీఐ.. ఈ ఏడాది భూమి కొనుగోళ్లలో ఇదే రికార్డు

**మహా :** ముంబైలోని నాలుగున్నర ఎకరాల భూమి కొనుగోలుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కళ్లు చెదిరే మొత్తం వెచ్చించింది. ఏకంగా రూ.3,472 కోట్లు చెల్లించి 4.6 ఎకరాలను సొంతం చేసుకుంది. నగరంలో ముఖ్యమైన వ్యాపార కూడలి అయిన నారీమన్ పాయింట్ ప్రాంతంలో మంత్రాలయ, బాంబే హైకోర్టు, పలు కార్పొరేట్ హెడ్ క్వార్టర్ల మధ్యలో ఉన్న ఈ భూమిని ముంబై మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి స్వాధీనం చేసుకుంది. ఈ ఏడాది భూమి కొనుగోళ్లలో ఇదే రికార్డు ధర అని ముంబై రియల్ ఎస్టేట్ వర్గాలు వెల్లడించాయి. ఈ డీల్ కోసం ఆర్బీఐ చెల్లించిన స్టాంప్ డ్యూటీ రూ.208 కోట్లు కావడం గమనార్హం.



ANN తెలుగు
మహా పత్రిక
03
శుక్రవారం, హైదరాబాద్ | 12-09-2025 | జనరల్ వార్తలు | GENERAL NEWS | WWW.MAHAADAILY.COM

# అమెరికాలో దారుణం

- తుపాకీ హింసపై మాట్లాడుతుండగానే ట్రంప్ అనుచరుడి హత్య
- ఉటా యూనివర్సిటీలో బహిరంగ సభలో ఘటన
- కిర్క్ మృతిని ధ్రువీకరించి, నివాళులర్పించిన డొనాల్డ్ ట్రంప్
- దేశవ్యాప్తంగా పెరుగుతున్న రాజకీయ హింసపై ఆందోళన

**మహా :** అమెరికాలో రాజకీయ హింస మరోసారి పడగ విప్పింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖ్య అనుచరుడు, ప్రముఖ కన్జర్వేటివ్ కార్యకర్త చార్లీ కిర్క్ (31) దారుణ హత్యకు గురయ్యారు. తుపాకీ హింస, సామూహిక కాల్పులపై ప్రేక్షకుల నుంచి ప్రశ్నలకు సమాధానమిస్తున్న సమయంలోనే ఆయనపై కాల్పులు జరగడం తీవ్ర కలకలం రేపుతోంది. ఉటా రాష్ట్రంలోని ఓరెమ్ నగరంలో ఉన్న ఉటా వ్యాలీ యూనివర్సిటీలో బుధవారం ఈ ఘోరం జరిగింది. 'టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ' అనే యువజన సంస్థ వ్యవస్థాపకుడైన చార్లీ కిర్క్, తన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక వ్యక్తి తుపాకీ హింసకు సంబంధించి ప్రశ్నలు అడుగుతుండగా, కిర్క్ సమాధానం ఇస్తున్నారు. ఇంతలోనే ఒక్కసారిగా తుపాకీ పేలిన శబ్దం వినిపించింది. ఒకే ఒక్క తూటా కిర్క్ మెడ ఎడమ భాగంలోకి దూసుకెళ్లడంతో ఆయన కుప్పకూలిపోయారు. తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ హఠాత్ పరిణామంతో అక్కడున్న వారు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై ఓరెమ్ నగర మేయర్ డేవిడ్ యంగ్ మాట్లాడుతూ, నిందితుడు ఇంకా పట్టుబడలేదని తెలిపారు. తొలుత ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నప్పటికీ, అతను నిందితుడు కాదని దర్యాప్తు అధికారులు స్పష్టం చేశారు. కిర్క్ మృతిని డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతా ద్వారా ధ్రువీకరించారు. "చార్లీ కిర్క్ ఒక



గొప్ప వ్యక్తి, ఒక లెజెండ్. అమెరికాలోని యువత హృదయాన్ని ఆయన అర్థం చేసుకున్నంతగా మరెవరూ చేసుకోలేరు" అంటూ నివాళులర్పించారు. ఈ ఘటన అమెరికాలో నానాటికీ పెరిగిపోతున్న రాజకీయ హింసకు అద్దం పడుతోంది. కిర్క్ యూనివర్సిటీ పర్యటనపై ముందు నుంచే భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఆయనను క్యాంపస్‌లోకి అనుమతించవద్దని కోరుతూ దాదాపు 1000 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో పిటిషన్ కూడా దాఖలు చేశారు. అయినప్పటికీ, వాక్ స్వాతంత్ర్యాన్ని గౌరవిస్తూ యూనివర్సిటీ యాజమాన్యం కార్యక్రమానికి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో జరిగిన హత్య దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రిపబ్లికన్, డెమొక్రాటిక్ పార్టీలకు చెందిన పలువురు నేతలు ఈ దాడిని తీవ్రంగా ఖండించారు.

# హైదరాబాద్‌లో రోడ్డు భద్రత చర్యలు భేష్

## నిర్వహణ తీరు సూపర్.. రోడ్డు భద్రత ఏర్పాట్ల క్షేత్రపరిశీలనలో ఎస్ సీసీఓఆర్ఎస్ ఛైర్మన్

**హైదరాబాద్, మహా :** నగరం అంతటా రోడ్డు భద్రత, నిర్వహణను మెరుగుపరచడంలో జీహెచ్ఎంసీ తీసుకున్న చర్యలు బాగున్నాయని సుప్రీంకోర్టు రోడ్ సేఫ్టీ కమిటీ ఛైర్మన్, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే ప్రశంసించారు. గురువారం, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్‌తో కలిసి జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే,జూబ్లీ హిల్స్‌ను మాదాపూర్‌కు అనుసంధానించే జూబ్లీ హిల్స్ రోడ్ నంబర్ 45 ఫ్లైఓవర్‌ను, కొండాపూర్ ను గచ్చిబౌలితో అనుసంధానించే పి. జనార్ధన్ రెడ్డి ఫ్లైఓవర్ పైన ప్రమాదాలు జరగకుండా జీహెచ్ఎంసీ తీసుకున్న భద్రత చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. హెచ్చరిక సైన్ బోర్డులు, రేడియం స్టిక్కర్లు, CC కెమెరాలు, వేగాన్ని నియంత్రించడానికి రంబుల్ స్ట్రిప్‌లు, చెవ్రాన్ బోర్డులు, కాంక్రీట్ అడ్డంకులు, రాత్రిపూట లైటింగ్ కోసం వీధి లైట్ల ఏర్పాట్లు సహా అనేక భద్రతా చర్యలను ఆయన సమీక్షించారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తీసుకున్న పటిష్ట చర్యలను ఛైర్మన్ కు కూలంకషంగా వివరించారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు జీహెచ్ఎంసీ తీసుకున్న భద్రత చర్యల పట్ల జస్టిస్ సప్రే సంతృప్తి వ్యక్తం చేశారు.

**ఈ సందర్భంగా జస్టిస్ అభయ్ మనోహర్ సప్రే మాట్లాడుతూ..**

ప్రతి జీవితం విలువైనది. నిర్లక్ష్యం కారణంగా అమాయకుల ప్రాణాలు కోల్పోకూడదు" అని పునరుద్ఘాటించారు. తరువాత, జస్టిస్ సప్రే నానక్‌రామ్‌గూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ కార్యాలయాన్ని సందర్శించారు, అక్కడ అధికారులు ఔటర్ రింగ్ రోడ్ (ORR) పై ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ మరియు హైవే ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ వంటి అధునాతన సాంకేతికతల ద్వారా నిర్వహించబడే ORR మీదుగా ప్రతిరోజూ 2.5 లక్షలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తాయని అధికారులు తెలిపారు. ప్రమాదాలు జరగకుండా పటిష్ట పర్యవేక్షణ, భద్రత, నిఘా చర్యలతో పాటు, అనుకోకుండా వాహనదారులు ప్రమాదాల బారిన పడినప్పుడు సత్వర స్పందనకు, అత్యవసర వైద్య చికిత్స కోసం చేసిన ఏర్పాట్లను అధికారులు వివరించారు. హెచ్ ఎం డి ఏ అర్బన్ ఫారెస్ట్రీ వి ఎస్ ఎన్ వి,జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి , మెయింటెనెన్స్ చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్‌లతో క్షేత్రతనిఖీలో ఛైర్మన్ వెంట ఉన్నారు.

# పేదల హక్కుల పోరాటంతో కోర్టుకు హాజరు.!

## సిపిఐ పార్టీ వర్ధిల్లాలి భూ పోరాటం వర్ధిల్లాలి

### చేవెళ్ల కోర్టుకు హాజరైన నాయకులు నినాదాలు చేశారు

**రంగారెడ్డి జిల్లా మహా:** చేవెళ్ల మండల కేంద్రంలోని 75 వ సర్వే నెంబర్ లో ఇండ్లు లేని నిరుపేదల కోసం, భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గత 31 నెలలుగా గుడిసెలు వేసి పట్టాల కోసం, అలుపెరుగని భూ పోరాటం చేస్తున్న సిపిఐ నాయకులపై, పెత్తందారులు భూ పోరాట కేసు నమోదు చేయడం జరిగింది. దానిలో భాగంగా గురువారం చేవెళ్లలోని కోర్టుకు, సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, మొయినాబాద్ మండల పార్టీ కార్యదర్శి కె శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎం సుధాకర్ గౌడ్, గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, నరేష్, వినోద తదితరులు హాజరైనారు.




# మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాధాకృష్ణన్ రాజీనామా

- నేడు ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేయనున్న రాధాకృష్ణన్
- గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర అదనపు బాధ్యతలు

**న్యూఢిల్లీ, మహా :**

భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్ గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. ఉపరాష్ట్రపతిగా నూతన బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. రాధాకృష్ణన్ రాజీనామాతో ఖాళీ అయిన మహారాష్ట్ర గవర్నర్ పదవికి తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర బాధ్యతలను అదనంగా అప్పగిస్తూ రాష్ట్రపతి భవన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మొత్తం 752 ఓట్లకు గాను ఆయనకు 452 ఓట్లు లభించాయి. మహారాష్ట్ర రాజ్ భవన్‌లో రాధాకృష్ణన్‌కు నిన్న సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజీపడని జాతీయవాదినని స్పష్టం చేశారు. గవర్నర్‌గా కొనసాగిన 13 నెలల కాలాన్ని ప్రజాజీవితంలో సంతోషకరమైన సమయంగా అభివర్ణించారు. పరిపాలనా పరంగా, రాజకీయంగా మహారాష్ట్ర తనకు ఎంతో నేర్పిందన్నారు.

# అత్యాశకు పోయి కోట్లు పోగొట్టుకున్నాడు

## రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు

### హైదరాబాద్‌లో ఓ వ్యాపారి నుంచి కేటుగాళ్లు రూ.1.38కోట్లు కొట్టేశారు

**హైదరాబాద్, మహా :** వనస్థలిపురానికి చెందిన ఆ వ్యాపారికి నమ్మకం కలిగించి, సైబర్ నేరగాళ్ళు దశల వారీగా ఏకంగా రూ. 1.38 కోట్లు దోచుకున్నారు. ఈ మోసం వెయ్యి రూపాయల చిన్న లాభంతో మొదలై, చివరికి భారీ నష్టానికి దారితీసింది. జూన్ 21న బాధితుడి ఫోన్ నంబర్‌ను నిందితులు 'డీ18 ఇండియా స్టాక్ పండిట్స్ సర్కిల్' అనే వాట్సాప్ గ్రూప్‌లో చేర్చారు. ఆ తర్వాత సురభి గుల్షన్ సింగ్, సొబ్తి అనే ఇద్దరు వ్యక్తులు అతనికి ఫోన్ చేసి, తాము స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో నిపుణులమని, అధిక లాభాలు ఇప్పిస్తామని నమ్మించారు. అనంతరం 'దేవ ఏ టీమ్ 17' అనే మరో వాట్సాప్ గ్రూప్‌లో చేర్చి, ట్రేడింగ్ కోసం ఒక లింక్‌ను పంపించారు. బాధితుడు ఆ లింక్ ద్వారా ఒక యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, ట్రేడింగ్ ప్రారంభించాడు. జూలై 21న అతను మొదటిసారిగా రూ. 50 వేలు పెట్టుబడి పెట్టగా, సైబర్ నేరగాళ్లు అతడికి వెయ్యి రూపాయల లాభం వచ్చినట్లు చూపించి, ఆ డబ్బును బాధితుడి ఖాతాలో జమ చేశారు. దీనితో బాధితుడికి వారిపై నమ్మకం బలపడింది. ఆ తర్వాత అతను రూ. 2 లక్షలు, మరో రూ. 3 లక్షలు డిపాజిట్ చేశాడు. స్క్రీన్‌పై లాభాలు భారీగా పెరుగుతున్నట్లు చూపించి, అతన్ని మరింత పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహించారు. లాభాల మాయలో పడి రూ. 8.5 లక్షలు డిపాజిట్ చేస్తే, 'ఇనిస్టిట్యూషనల్ స్టాక్స్' కేటాయించినట్లు నమ్మించి, స్క్రీన్‌పై రూ. 17 లక్షల లాభం చూపించారు. 'లోన్ల ద్వారా ఫండ్స్ జమ చేస్తాం, మీరు పెట్టుబడి పెట్టండి' అంటూ ప్రోత్సహించారు. రూ. 1.73 కోట్ల విలువైన 7080 షేర్లను కేటాయించామని, దానివల్ల రూ. 3.5 కోట్లు లాభం వచ్చిందని నమ్మించారు. దీంతో బాధితుడు రూ. 65 లక్షల వరకు పెట్టుబడి పెట్టాడు. కొన్ని రోజుల తర్వాత మరో 5.2 కోట్ల షేర్స్ కేటాయిస్తున్నామని తెలిపారు. ఆ తర్వాత రూ.40 కోట్లు లాభాలు వచ్చినట్లు చెప్పడంతో బాధితుడు నమ్మాడు. ఈ క్రమంలో మరో రూ .25లక్షలు డిపాజిట్ చేశాడు. ఇలా పలు దఫాలుగా బాధితుడు రూ.1,38,30,000 డిపాజిట్ చేశాడు. అయితే ఈ మొత్తం పెట్టుబడికి గాను అతనికి తిరిగి వచ్చింది కేవలం రూ. 1000 మాత్రమే.

### కమీషన్ ఇస్తేనే...

స్క్రీన్‌పై రూ. 40 కోట్ల లాభం ఉన్నట్లు కనిపించడంతో, బాధితుడు అందులో నుంచి రూ. 4.6 కోట్లు విత్‌డ్రా చేయడానికి ప్రయత్నించాడు. డబ్బు విత్‌డ్రా చేయడానికి ప్రయత్నించినప్పుడు, సైబర్ నేరగాళ్లు తమ నిజస్వరూపం బయటపెట్టారు. వచ్చిన లాభాలపై 5 శాతం కమిషన్ అంటే రూ. 1.7 కోట్లు చెల్లిస్తేనే డబ్బు విత్‌డ్రా చేసుకోవడం సాధ్యమవుతుందని మెలిక పెట్టారు. తన వద్ద ఉన్న డబ్బు మొత్తం పెట్టుబడి పెట్టానని, లాభం నుంచి కమిషన్ మినహాయించుకుని మిగతా డబ్బు ఇవ్వాలని బాధితుడు కోరగా, వారు అంగీకరించలేదు. దీంతో అనుమానం వచ్చి రాచకొండ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



# జూబ్లిహిల్స్ బరిలో లేను

- క్లారిటీ ఇచ్చిన ఎమ్మెల్యే దానం
- టిక్కెట్ ఎవరికి ఇచ్చినా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తా

**హైదరాబాద్, మహా :** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి తాను పోటీ చేస్తానంటూ వస్తున్న వార్తలపై మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. తాను అక్కడి నుంచి పోటీ చేయడం లేదని ఆయన స్పష్టం చేశారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనని ఆయన కొట్టిపారేశారు. టిక్కెట్ ఎవరికి కేటాయించినా పార్టీ గెలుపు కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఆదర్శ్ నగర్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో గురువారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంలోనే పైవిధంగా వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సరైన అభ్యర్థిని ఎంపిక చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ముఖ్యమని దానం అభిప్రాయపడ్డారు.

## వేలంలో రెండు లక్షల 35వేల గణపతి లడ్డు

# లావణ్య పాండురంగారెడ్డి కైవసం

### కోలాహలంగా లంబోదరుడి శోభయాత్ర.. గంగమ్మ ఒడికి చేరుకున్న గణనాథుడు

**రంగారెడ్డి జిల్లా మహా:** బొంగులూరు గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథునికి, ఆదిభట్ల మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ నల్లవోలు లావణ్య పాండురంగారెడ్డి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆ యొక్క గణపతి ఆశీర్వాదం పొందారు. వినాయక చతుర్థి సందర్భంగా నిర్వాహకులు నియమ నిష్ఠలతో ఆ యొక్క గణపతికి, వేద పండితులతో పూజలు అందించారు. నిమజ్జనం సందర్భంగా మండప నిర్వాహకులు నిర్వహించిన గణనాథుని లడ్డు వేలంపాట కార్యక్రమంలో పాల్గొన్న, లావణ్య పాండురంగారెడ్డి, 2లక్షల 35 వేల రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్నారు. అనంతరం కోలాహలంగా ఆటపాటలతో, నిర్వాహకులు ఉత్సాహంగా అంగరంగ వైభవంగా శోభాయాత్రను కొనసాగించారు. మండపం నుండి బయలుదేరిన గణనాథుడు గంగమ్మ వడికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు, యువకులు, భక్తులు, గ్రామ పెద్దలు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులు ర్యాగింగ్ కి పాల్పడితే చర్యలు తప్పవు

**సిఐ హరికృష్ణ రెడ్డి**

**రాజేంద్రనగర్, మహా ;** గండిపేట్ మండల పరిధిలోని సిబిఐటి కళాశాలోని ఆడిటోరియంలో విద్యార్థులకు నార్సింగ్ సీఐ హరికృష్ణ రెడ్డి ఆంటీ ర్యాగింగ్ అవేర్నెస్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. విద్యార్థులు ర్యాగింగ్ కి పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని విద్యార్థులను సీఐ హరి కృష్ణ రెడ్డి హెచ్చరించారు. జూనియర్లను సీనియర్లు ర్యాగింగ్ చేయడం జరుగుతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చదువుకోడానికి వచ్చిన విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలి తప్ప ఇతర ఇతర వాటిపై దృష్టి సారించి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని తెలిపారు. కార్యక్రమంలో సిబిఐటి కళాశాల మేనేజ్మెంట్ లింగారెడ్డి, శ్రీధర్, సెక్టార్ ఎస్సై మురళీధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




మీరు జర్నలిస్ట్ అవ్వాలనుకుంటున్నారా?
ANN SCHOOL OF JOURNALISM TELUGU ESTD.2025
జర్నలిజంలో రాణించి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను అరికట్టాలనుకుంటున్నారా? అయితే మీకిదే సువర్ణావకాశం
ANN SCHOOL OF JOURNALISMలో
జాయిన్ అయ్యి నిజమైన జర్నలిస్టులుగా గుర్తింపు తెచ్చుకోండి.
గృహిణులు, నిరుద్యోగులు, విద్యార్థులకు
ఇదే మా ఆహ్వానం
అడ్మిషన్లు ప్రారంభమైనవి
అప్లికేషన్‌కు ఆఖరుతేదీ - సెప్టెంబర్ 12
తరగతులు ప్రారంభం : సెప్టెంబర్ 22
పరిమితమైన సీట్లు, సీనియర్ పాత్రికేయులతో విద్యాబోధన
మీరున్న చోటు నుండే ఆన్‌లైన్‌లో జర్నలిజం క్లాసులు
8 వారాలు, 16 ఆన్‌లైన్ క్లాసులు
కోర్సు పూర్తైన విద్యార్థులకు జర్నలిజం సర్టిఫికెట్ ఇవ్వబడును
మెరిట్ స్టూడెంట్స్‌కు ఇంటర్న్‌షిప్ అవకాశం.. రికమండేషన్ లెటర్
HURRY UP! LIMITED TIME త్వరపడండి...
FOR ADMISSIONS CONTACT: +91 74369 39999
SCAN ME
APPLY ON OUR OFFICIAL WEBSITE: WWW.ANNSCHOOLOFJOURNALISM.COM

ఉద్యోగావకాశం
పత్రికా రంగంలో నూతన ఒరవడి సృష్టిస్తున్న
మహా పత్రికకు
(RNI NO : APTEL/2003/09316)
ఏపీ, తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
WWW.EPAPER.MAHAADAILY.COM
ఆసక్తి గల వారు సంప్రదించండి
MAHAAPATRIKA@GMAIL.COM,
95501 59679, 90001 41919

EDITORIAL సంపాదకీయం

# బీఆర్ఎస్‌ను టెన్షన్ పెడుతున్న కవిత..!






- అమరవాజి నాగరాజు,
పి.ఆర్.ఓ, టీపీసీసీ ప్రెసిడెంట్

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలపై బీఆర్ఎస్ ఆశలు వదులుకున్నట్టు కనిపిస్తోంది. ఇప్పటికే పార్టీలో నెలకొన్న అంతర్గత కలహాలు, కేసీఆర్ కుటుంబ సమస్యలు, స్థానిక నాయకుల మధ్య సఖ్యత లేకపోవడం వంటి కారణాలతో బీఆర్ఎస్ సతమతమవుతుండడమే దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. వీటికి తోడు తాజాగా బీఆర్ఎస్‌ను కల్వకుంట్ల కవిత టెన్షన్ పెడుతున్నట్టు కనిపిస్తోంది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కవిత పోటీ చేయబోతున్నారనే ప్రచారం ఆ పార్టీని కలవరపెడుతున్నట్టు సమాచారం.

బీఆర్ఎస్‌ను వీడిన అనంతరం కవిత కొత్త రాజకీయ పార్టీ స్థాపించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లో తన బలాన్ని పరీక్షించుకోవాలని ఆమె ఆలోచిస్తున్నారని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇది బీఆర్ఎస్‌కు నష్టం చేస్తుందని, కవితకు దక్కే ప్రతి ఓటు బీఆర్ఎస్ ఓటే అని, తద్వారా పార్టీ ఓటు బ్యాంకును ఆమె చీల్చే అవకాశం ఉందని బీఆర్ఎస్ మదనపడుతున్నట్టు సమాచారం.

కవిత సస్పెన్షన్ అనంతరం బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర గందరగోళం నెలకొన్నట్టు కనపిస్తోంది. కేసీఆర్ కుటుంబ సభ్యురాలిగా, పార్టీలో కీలక నేతగా ఉన్న కవిత ఎగ్జిట్ రాజకీయాలను ప్రభావితం చేస్తుందని ఇటీవల వోటా అనే సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. బతుకమ్మ వంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువైన కవిత జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్‌కు నష్టం చేకూరుస్తారని ప్రాథమిక అంచనా.

**కవిత నిరూపించుకోవాల్సిందే..!**

తెలంగాణ జాగృతి పార్టీ, లేదా తెలంగాణ బహుజన రాష్ట్ర సమితి పేరుతో కొత్త రాజకీయ శక్తిని తెరపైకి తీసుకురావాలని ఆమె ప్లాన్ చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేయాలని యోచిస్తున్నట్టు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఒక వేళ ఆమె పోటీ చేయకపోయినా తెలంగాణ జాగృతి తరఫున అభ్యర్థిని బరిలో నిలపాలని ఆమె చూస్తున్నట్టు తెలుస్తోంది. ఎందకంటే, ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి సస్పెన్షన్‌కు గురైన కవిత.. తానేంటో నిరూపించుకోవాల్సిన ఆవశ్యకత ఆమెపై ఉన్నదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బీఆర్ఎస్‌తో విభేధించిన అనంతరం రాజకీయంగా తన ప్రభావం చూపించకుండా సైలెంట్‌గా ఉంటే అది తన రాజకీయ భవిష్యత్తును దెబ్బతీస్తుందని జాగృతి మేధావులు కవితకు సూచించినట్టు సమాచారం. లేదంటే, కాళేశ్వరం అవినీతి మరకల నుంచి కేసీఆర్‌ను తప్పించేందుకు కవిత డ్రామాలు ఆడుతున్నారనే ప్రచారం ప్రజల్లో మరింత బలపడుతుందని చెప్పడంతో ఆమె జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై గురిపెట్టినట్టు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే జాగృతి బృందాలు క్షేత్రస్థాయిలో సర్వేలు చేస్తున్నట్టు సమాచారం. దీంతో బీఆర్ఎస్ కలవరపాటుకు గురైనట్టు తెలుస్తోంది. ఇప్పటికే ఉన్న సమస్యలు చాలక కవిత కొత్త తలనొప్పులు తీసుకొస్తున్నారని ఇటీవల తెలంగాణ భవన్‌లో జరిగిన రహమత్‌నగర్ డివిజన్ బీఆర్ఎస్ నేతల సమావేశంలో ముఖ్య నేతలు అభిప్రాయపడినట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్‌లో సెటిలర్ల ప్రభావం అధికంగా ఉన్నా కూడా.. కవిత బీఆర్ఎస్‌కు నష్టం చేస్తారని, జాగృతి నేతలు సంప్రదాయ తెలంగాణ మహిళా ఓటర్లను పెద్దఎత్తున ఆకర్షించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసినట్టు సమాచారం.

**క్షేత్రస్థాయిలో అంతర్గత కుమ్ములాటలు**

మరోవైపు మాగంటి సునీత, మాగంటి వజ్రనాథ్ వర్గాల మధ్య ఉన్నవిభేదాలు, అటు ఉపఎన్నిక టికెట్ ఆశించి భంగపడిన రావుల శ్రీధర్ రెడ్డి వర్గం పార్టీ అధినాయకత్వం తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు అనుకూలంగా లేని పరిస్థితుల్లో కల్వకుంట్ల కవిత బీఆర్ఎస్‌ను టెన్షన్ పెడుతున్నారు. అంతర్గత కలహాలు, స్థానిక నేతల మధ్య సమన్వయం లేకపోవడం, గ్రూపు తగాదాలు, కవిత రూపంలో సమస్యలు వంటి కారణాలతో జూబ్లీహిల్స్‌పై బీఆర్ఎస్ ఆశలు వదులుకున్నట్టే అని ఆ పార్టీ శ్రేణులు చెవులుకొరుక్కుంటున్నాయి.

# తెలంగాణ నిఘా వ్యవస్థపై తీవ్ర విమర్శలు

## రాష్ట్ర భద్రతకు పెను సవాల్





- పాతులోతు పాండు నాయక్
9885333196

రాష్ట్ర భద్రతకు కీలకమైన ఈ విభాగం తెలంగాణలో నిఘా వ్యవస్థ రాష్ట్రం అంతర్గత భద్రతను పటిష్టం చేయడంలో రాష్ట్ర నిఘా వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోంది. సాధారణంగా కనిపించే పోలీసు విభాగాలకు భిన్నంగా, నిఘా వ్యవస్థ తెర వెనుక ఉండి సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి, రాబోయే ముప్పులను ముందుగానే అంచనా వేస్తుంది. ఇది రాష్ట్ర భద్రతకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తుంది. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రత్యేకించి హైదరాబాద్ నగరంలో ఉగ్రవాద కార్యకలాపాలను అరికట్టడానికి ఈ విభాగం నిరంతరం పనిచేయాలి. దేశ వ్యతిరేక శక్తులు, ఉగ్రవాద సంస్థలు, మావోయిస్టుల కదలికలు, మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలపై రహస్యంగా సమాచారం సేకరిస్తారు. సాధారణంగా పోలీసులు చేరుకోలేని ప్రాంతాల్లో కూడా నిఘా బృందాలు పనిచేస్తాయి. నిఘా వర్గాలు సేకరించిన సమాచారం ఆధారంగా ప్రభుత్వం లేదా పోలీసులు తక్షణమే అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటారు. ఒక ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉంటే, అక్కడ అదనపు పోలీసు బలగాలను మోహరించడం, నిఘా కట్టుదిట్టం చేయడం వంటివి చేస్తారు. రాష్ట్ర ప్రజల భద్రతకు ఒక అదృశ్య రక్షణ వలయంగా, రాష్ట్రంలో శాంతిభద్రతలు పటిష్టంగా ఉంచాల్సిన బాధ్యత వారిపై ఉంది. తెలంగాణ రాష్ట్ర భద్రతకు వెన్నెముకగా ఉండాల్సిన నిఘా వ్యవస్థ ఇటీవల కాలంలో తీవ్ర విమర్శల పాలవుతోంది. నిఘా వ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేయాలి. కానీ ఈ మధ్య కాలంలో కొన్ని సంఘటనలు ఈ వ్యవస్థ పనితీరుపై తీవ్ర సందేహాలను రేకెత్తిస్తున్నాయి. నిఘా వైఫల్యం కారణంగా రాష్ట్రంలో అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయని, ప్రజల భద్రతకు భంగం వాటిల్లుతోందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిఘా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసే విధంగా కొన్ని సందర్భాల్లో స్వార్థ ప్రయోజనాల కోసం నిఘా సమాచారాన్ని దుర్వినియోగంతో పాటు అసాంఘీక శక్తులైన కొన్ని వర్గాలపై నిఘాను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. నిఘా వ్యవస్థలో సేకరించిన సమాచారం, దాని విశ్లేషణను పర్యవేక్షించే ఉన్నతాధికారుల పనితీరుపై కూడా ఆరోపణలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో సకాలంలో చర్యలు తీసుకోకపోవడం, ఆ నివేదికలను పట్టించుకోకపోవడం వంటివి జరుగుతున్నాయని కొందరు చెవ్వులు కొరుక్కొటున్నారు.

హైదరాబాద్‌ను డ్రగ్స్ మాఫియా కేంద్రంగా మార్చేందుకు కొన్ని ఆసాంఘీక శక్తుల ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మాఫియా నెట్‌వర్క్‌లను ముందుగానే గుర్తించి అడ్డుకోవడంలో నిఘా వర్గాలు నిర్లక్ష్యం చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పనిచేసే ఈ నెట్‌వర్క్‌ల సమాచారాన్ని సకాలంలో సేకరించడంలో వైఫల్యం ఉండడం వల్లే మాఫీయా నెట్వర్క్ పెరిగిందని విమర్శిస్తున్నారు. ఒకప్పుడు ప్రశాంత నగరంగా పేరుగాంచిన హైదరాబాద్ ఇప్పుడు మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు కీలక కేంద్రంగా మారుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా, నిఘా వర్గాలు ఈ విషయంలో చూపుతున్న నిర్లక్ష్యంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల మహారాష్ట్ర పోలీసులు హైదరాబాద్‌లో జరిపిన ఆపరేషన్, భారీగా మాదకద్రవ్యాల ముడిసరుకును పట్టుకోవడం ఈ ఆరోపణలకు మరింత బలం చేకూర్చింది. ఇతర రాష్ట్రాల నిఘా వర్గాలు సేకరించిన సమాచారం తెలంగాణ నిఘా వర్గాలకు చేరలేదా అనే ప్రశ్న తలెత్తుతోంది. ఒకవేళ చేరినా, దానిపై తగిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం జరిగిందా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది అంతర్రాష్ట్ర నిఘా వ్యవస్థల మధ్య సమన్వయం లోపాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది. ఇదిలా ఉండగా ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో డ్రగ్స్ భూతాన్ని తరిమేస్తామని ప్రభుత్వం గొప్పగా 'ఈగల్ టీమ్'ను ఏర్పాటు చేసింది. కానీ, ఈ బృందం పేరుకు మాత్రమే 'ఈగల్'లా ఉందన్న ఆరోపణలు ఇప్పుడు గట్టిగా వినిపిస్తున్నాయి. ఎందుకంటే, నిజమైన మాదకద్రవ్యాల ముప్పును అరికట్టడంలో ఈ బృందం పూర్తిగా విఫలమైందన్న విమర్శలు తీవ్రమవుతున్నాయి. మహారాష్ట్ర పోలీసులు హైదరాబాద్ శివారులోని చర్లపల్లి పారిశ్రామికవాడలోని "వాగ్దేవి ల్యాబ్స్" అనే కెమికల్ ఫ్యాక్టరీలో సోదాలు చేసి భారీగా మాదకద్రవ్యాల ముడిసరుకును పట్టుకున్నారు. దీని విలువ వందల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఈ సంఘటన ఇతర రాష్ట్రాల పోలీసులు ఇక్కడ వచ్చి సోదాలు చేయాల్సి వచ్చిందన్న విషయం నిఘా లోపాన్ని ఎత్తిచూపుతోంది. మహారాష్ట్ర పోలీసులు హైదరాబాద్‌లోకి వచ్చి భారీ స్థాయిలో డ్రగ్స్ ముడిసరుకును పట్టుకోవడంతో.. మన నిఘా పోలీసులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదే నిర్లక్ష్యం కొనసాగితే, భవిష్యత్తులో హైదరాబాద్ ఒక డ్రగ్స్ రాజధానిగా మారడం ఖాయం. అప్పుడు, 'ఈగల్ టీమ్'కు ఈగలు తోలడం తప్ప వేరే పని ఉండదేమో! సమస్యను తక్షణమే గుర్తించి, నిఘా వ్యవస్థను ప్రక్షాళన చేయాలి. లేకపోతే, రాష్ట్ర భద్రత పెను ప్రమాదంలో పడుతుంది. ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి భారీగా వచ్చే డ్రగ్స్ ముడిసరుకు, వాటితో తయారయ్యే హెరాయిన్ వంటి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలపై 'ఈగల్ టీమ్'కు ఎలాంటి నిఘా లేకపోవడం ఆందోళన కలిగించే విషయం. ఈగల్ టీమ్ వైఫల్యం కేవలం ఆ బృందానికే పరిమితం కాదు. ఇది రాష్ట్ర నిఘా వ్యవస్థ మొత్తం పనితీరుపై సందేహాలను రేకెత్తిస్తుంది. ఒక వ్యవస్థ ప్రధానమైన ముప్పును పట్టించుకోకుండా, చిన్న చిన్న విషయాలకే పరిమితమైతే, దాని ఉద్దేశం ఏంటి? ఇది గమనిస్తే, నిఘా వ్యవస్థ కేవలం అధికార పక్షాల నేతల మెప్పుకోసం, తమ స్వార్థ ప్రయోజనాలకు, వ్యక్తిగత లాభాలకే పరిమితమై, నిజమైన రాష్ట్ర భద్రతను నిర్లక్ష్యం చేస్తోందని స్పష్టంగా అర్థమవుతోంది. ఇది గమనిస్తే, నిఘా వ్యవస్థ కేవలం చిన్న చిన్న విషయాలకే పరిమితమై, పెద్ద నేరాలను పట్టించుకోవడం లేదని అర్థమవుతోంది. రాష్ట్రంలో ఉగ్రవాదులు గతంలో సులువుగా ప్రవేశించి విధ్వంసం సృష్టించిన సంఘటనలు మనకు ఇంకా గుర్తే. గోకుల్ చాట్, లుంబినీ పార్క్, దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్లు తెలంగాణ ప్రజల మనసుల్లో చెరగని గాయాలను మిగిల్చాయి. అయితే, ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మాత్రమే మన నిఘా వర్గాలు హడావుడి చేసి, ఆ తర్వాత యథావిధిగా అలసత్వం ప్రదర్శిస్తున్నాయని స్పష్టమవుతోంది. ఈ అలసత్వమే నిన్న జరిగిన సంఘటనకు కారణం. మహారాష్ట్ర పోలీసులు వచ్చి వాగ్దేవి ఫార్మా కంపెనీలో భారీ విలువైన ముడిసరుకును స్వాధీనం చేసుకుని, స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చేంత వరకు మన నిఘా వర్గాలకు ఏ మాత్రం సమాచారం లేకపోవడం అత్యంత విడ్డూరంగా ఉంది. విదేశాల నుంచి, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వ్యక్తులపై నిఘా లేకపోవడం, భారీ డ్రగ్స్ రాకెట్ల గురించి ఎలాంటి సమాచారం లేకపోవడం రాష్ట్ర భద్రతకు పెను సవాల్. మన నిఘా వ్యవస్థ కేవలం సంఘటనలు జరిగిన తర్వాత స్పందించే బదులు, ముందస్తుగా నేరాలను అరికట్టే విధంగా పనిచేయాలి. రాష్ట్ర ప్రజల భద్రతకు భరోసా కల్పించాలంటే, నిఘా వ్యవస్థలో సమగ్ర ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే, భవిష్యత్తులో మరిన్ని చేదు అనుభవాలు ఎదుర్కోవాల్సి వస్తుందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.



# మన గుండెకు పసుపు ఒక బంగారు కవచం

మన భారతీయ వంట గదిలో ఉండే అనేక పదార్థాలు ఆరోగ్యానికి అద్భుతంగా పనిచేస్తాయి. వాటిలో ఒకటి పసుపు. రోజూ వంటల్లో వాడే పసుపు కేవలం రుచి కోసమే కాదు, మన గుండె ఆరోగ్యానికి కూడా ఒక అద్భుతమైన ఔషధంలా పనిచేస్తుంది. దీనిపై ప్రముఖ హృద్రోగ నిపుణుడు, కార్డియాలజిస్ట్ డాక్టర్ అనురాగ్ శర్మ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. పసుపు మన గుండెకు ఒక "బంగారు కవచం" లాంటిదని ఆయన చెప్పారు. పసుపు మన ఆరోగ్యానికి ఎలా మేలు చేస్తుందో శాస్త్రీయ పరిశోధనలతో సహా డాక్టర్ శర్మ వివరించిన ముఖ్యాంశాలు ఇక్కడ ఉన్నాయి.

**గుండె ఆరోగ్యానికి పసుపు వల్ల కలిగే ప్రయోజనాలు**

ఈ సమాచారం కేవలం మీ అవగాహన కోసం మాత్రమే అని పేర్కొంటూ డాక్టర్ శర్మ, "మీ గుండె ఆరోగ్యం చాలా అమూల్యమైనది దానిని రక్షించుకోవడానికి చర్యలు తీసుకోండి" అని సూచించారు.

**మంటను తగ్గిస్తుంది:**

పసుపులో ఉండే కర్కుమిన్ అనే క్రియాశీలక సమ్మేళనం, ధమనులకు హాని కలిగించే మంటను తగ్గిస్తుంది. నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం, కర్కుమిన్ అనేది 'కర్కుమినోయిడ్స్' అనే సహజ సమ్మేళనాల సమూహంలో ఒక భాగం. బ్రిటిష్ హార్ట్ ఫౌండేషన్ ప్రకారం, ఇది గుండె, రక్తప్రసరణ సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు.

**చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది:**

పసుపు చెడు కొలెస్ట్రాల్ (LDL) స్థాయిలను తగ్గించడానికి, ధమనులలో ఫలకం (Plaque) పేరుకుపోకుండా నిరోధించడానికి సహాయపడుతుంది.

**రక్తనాళాల పనితీరును మెరుగుపరుస్తుంది:**

పసుపు రక్తనాళాల పనితీరును మెరుగుపరచి, శరీరంలో రక్త ప్రసరణను సాఫీగా జరిగేలా చేస్తుంది.

**బలమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది:**

పసుపు ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసి, గుండె కణాలను దెబ్బతినకుండా రక్షిస్తుంది.

## పసుపు ఇంకా దేనికి ఉపయోగపడుతుంది?

జాన్స్ హాప్‌కిన్స్ మెడిసిన్ నివేదిక ప్రకారం, మొక్కల ఆధారిత ఆహారాలు గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. శరీరంలో మంటను తగ్గించుకోవాలనుకునేవారు పసుపును తమ ఆహారంలో చేర్చుకోవడం మంచిది. అంతేకాకుండా, ఇది ఆస్టియో ఆర్థరైటిస్, క్షీణించిన కంటి సమస్యలు, మెటబాలిక్ సిండ్రోమ్, హైపర్లిపిడెమియా (రక్తంలో కొలెస్ట్రాల్), ఆందోళన, కండరాల నొప్పులు, మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుంది.

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
7436939999

# గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు ఎమ్మెల్యే.. జీఎస్సార్

**నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయి.. గొర్లవీడు గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**భూపాలపల్లి, మహా :** గ్రామీణ ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం చేయడం, వ్యవసాయ ఉత్పత్తులకు రవాణా సౌకర్యం కల్పించడం, విద్యార్థులు, కార్మికులు, రోగులు సులభంగా ప్రయాణించేలా చేయడం లక్ష్యంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి మండలంతో పాటు గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మీ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొత్తం రూ.390 లక్షల వ్యయంతో వివిధ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. భూపాలపల్లి మండలం లో... కమలాపూర్ గ్రామంలో కమలాపూర్ నుండి పెద్దాపూర్ వరకు రూ.20 లక్షలు, ఎస్ యం కొత్తపల్లి నుండి దొమ్మటిపల్లి చెరువు వరకు రూ.100 లక్షలు, గొర్లవీడు గ్రామంలో జడ్పీ రోడ్డు నుండి మల్లయ్యపల్లి వరకు రూ.20 లక్షలు, ట్రాన్స్ఫార్మర్ నుండి మొరంచవాగు వరకు రూ.20 లక్షలు.

**గణపురం మండలంలో...**

రంగారావుపల్లి నుండి దశరథం తండా వరకు రూ. 20 లక్షలు, వీర్లపల్లి(బంగ్లాపల్లి) నుండి చక్రవర్తిపల్లి వరకు రూ.20 లక్షలు, బంగ్లాపల్లి ఎస్సీ కాలనీ నుండి మామిడి తోట వరకు రూ.20 లక్షలు, సీతారాంపూర్ నుండి కొండాపూర్ వరకు రూ.20 లక్షలు, అప్పయ్యపల్లి తూపురం నుండి కొండంపల్లి వరకు రూ.20 లక్షలు, గణపురం చీరలపల్లి చింతల నుండి లబ్బదండ వాగు వరకు రూ.130 లక్షలతో వ్యవసాయ పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్ల నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి అన్నది పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా, పల్లెల్లో కూడా సమానంగా ఉండాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



**గొర్లవీడు గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో గ్రామ దాతల సహకారంతో సుమారు రూ.2 లక్షల 50 వేల వ్యయంతో 20 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఎక్కడైతే శాంతిభద్రతలు పటిష్టంగా ఉంటాయో, అక్కడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజల రక్షణ, భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పనిచేస్తున్నట్లు తెలిపారు. దొంగతనాలు, నేరాలు, రోడ్డు ప్రమాదాలు, నిందితులను తొందరగా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. గొర్లవీడు గ్రామస్తులు దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచి విషయమన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు కూడా ముందుకువచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల్లో అవగాహన కల్పించి ముఖ్య పాత్ర పోషించిన భూపాలపల్లి పోలీసులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

# సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహా ధర్నా

**ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి: జి నాగయ్య.. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**



**వరంగల్ మహా;** సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య మాట్లాడుతూ వరంగల్ నగరంలో దాదాపు 30 ప్రాంతాల్లో పేద ప్రజలు గుడిసెలు వేసుకుని కొన్ని సంవత్సరాలుగా నివాసముంటున్నారు. ఇప్పటివరకు వారికి ఎలాంటి పట్టాలు ఇవ్వలేదని ఈ ప్రజలంతా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలని వారంతా కిరాయి ఇండ్లలో నివసించలేక కిరాయిలు కట్టలేక ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వారందరికీ డబల్ బెడ్రూంలు ఇస్తామని పట్టాలిస్తామని మోసం చేస్తే ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నో హామీలు ఇచ్చారని అందులో పేద ప్రజలకు నివాస స్థలాలు ఇస్తామని, గుడిసెలకు పట్టాలు ఇస్తామని, అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిందని వాటిని నమ్మి పేద ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించడం వల్లే కాంగ్రెస్ పార్టీ నేతలు గెలిచి మంత్రులు కూడా అయ్యారని కాగా గెలిచిన అనంతరం ఇప్పటివరకు పేద ప్రజల వైపు చూసిన పాపాన పోలేదని విమర్శించారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇప్పుడు నిర్దిష్టమైన కొలతలతో జాగా ఉంటేనే మంజూరు చేస్తామంటూ రకరకాల పేచీలు పెడుతున్నారని ఎలాంటి నిబంధనలు పెట్టకుండా 30 నుండి 40 గజాల ఇంటి స్థలం ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. దూపకుంట ఏరియాలో కట్టిన ఇండ్లు పడావు పడిపోతున్నాయని గతంలో కిలా వరంగల్ ఏరియాలో ఎంతో మందికి అవి కేటాయిస్తామని కొంతమందికి పట్టాలు కూడా ఇచ్చారని, వాటిని స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విస్మరించారని అన్నారు. ఓ ఎస్ నగర్ లో ఉన్న దేవాదాయ భూములను ప్రభుత్వమే కొని ప్రజలకు పంపిణీ చేయాలని కోరారు. చెరువు శిఖం కు సంబంధించి నగరంలో ఎలాంటి పారకము లేదని ఆ గుడిసెలకు కూడా పట్టాలు ఇవ్వచ్చని అన్నారు. గోవిందరాజుల గుట్ట చుట్టూ 54 కుటుంబాలు దాదాపు 150 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నారని ఇప్పుడు వారిని భూ ఆక్రమిత దారులుగా పేర్కొంటూ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకోవాల్సిందిగా కోరారు. అనంతరం జిల్లా కమిటీ నాయకులు సింగారపు బాబు , నలిగంటి రత్నమాల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయకుండా కాలయాపన చేస్తే ఊరుకునేది లేదని భవిష్యత్తులో నగరంలోని పేద ప్రజలందరినీ సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం సిపిఎం నాయకత్వంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద కు మెమోరాండం, ప్రజల దరఖాస్తులను అందజేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సత్య శారద ప్రభుత్వానికి నివేదిక పంపించి దేవదాయ భూములు, ప్రభుత్వ భూములు, మల్లు స్వరాజ్యం నగర్ రాజీవ్ గృహకల్ప కు సంబంధించిన భూముల తో పాటు పంపిణీకి అనుకూలంగా ఉన్న భూములన్నీ పేదలకు పంపిణీ చేయడానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**వ్యాక్సినేషన్ పై శిక్షణా సమావేశం**

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు**

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డాక్టర్ సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన వ్యాక్సినేషన్ పై శిక్షణ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ గర్భవతులకు చిన్నపిల్లలకు ఇచ్చే టీకాల వివరాల గురించి మెడికల్ ఆఫీసర్లకు, సూపర్వైజర్ల కు శిక్షణ ద్వారా రొటీన్ ఇమ్యునైజేషన్ లో భాగంగా చిన్నపిల్లలకు గర్భిణీ స్త్రీలకు ఉచితంగా ప్రతి బుధవారం, శనివారం వ్యాధి నిరోధక టీకాలు ఇస్తారని తెలిపారు. అంతేకాకుండా ఏ వ్యాక్సిన్ ఎప్పుడు ఎలా ఇవ్వాలి అనే దాని పై అవగాహన కల్పించడం తో పాటు వ్యాక్సిన్ తీసుకున్న వారి పూర్తి వివరాలు యూవిన్ ఆప్ వెబ్ పోర్టల్ లో ఎలా నమోదు చేయాలనే దాని పై శిక్షణ ఇవ్వడం జరిగింది. వ్యాక్సిన్ తీసుకున్న తర్వాత వచ్చే దుష్పరిమాణాలు ఏఈఎఫ్ఐ ప్రతికూల పరిస్థితులను వ్యాక్సిన్ ఇచ్చిన తర్వాత ఏమైనా ఇబ్బందులు, సమస్యలు వస్తే ఎవరిని సంప్రదించాలని , ఎలా రిపోర్ట్ చేయాలనే విషయాన్ని వివరిస్తూ శిక్షణ ఇవ్వడం జరిగింది. వ్యాక్సిల సరఫరాల నిల్వ గురించి ప్రత్యేకంగా రూపొందించిన ఈవిన్ అనే పోర్టల్ పైన కూడా శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ప్రతి గర్భిణీ స్త్రీ కి అప్పుడే పుట్టిన బిడ్డల నుండి ఐదు సంవత్సరాల బిడ్డ వరకు ఇవ్వవలసిన వ్యాక్సిళ్లను నిర్దేశించిన సమయంలోనే అందించి వారికి ఎలాంటి వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే అంటు వ్యాధులు మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడువాపు నీళ్ల విరోచనాలు బంక విరోచనాలు హెపటైటిస్ మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని కనుక దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిరంతరం మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మాన్ని అనుసరించి వారికి నిర్దేశించిన హెడ్ క్వార్టర్ లోనే ఉండాలని ఎవరికి ఎలాంటి సెలవులు మంజూరు చేయబడవని ఎవరైనా అతిక్రమిస్తే వారిపై సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ వో డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆచార్య ,డాక్టర్ విజయకుమార్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ , సూపర్వైజర్స్ సిబ్బంది పాల్గొన్నారు.





# ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన కలెక్టర్

**హన్మకొండ మహా;** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని ఈవీఎం గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మూడు నెలలకోసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ హనుమకొండ జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చిన ఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ తనిఖీ చేశారు. ఈవీఎం లకు సంబంధించిన రికార్డులను కూడా పరిశీలించారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈవీఎం గోదాంలో ఉన్న భద్రతా చర్యలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా హైకోర్టు ఉత్తర్వుల అనుసరించి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని వరంగల్ పశ్చిమ, పరకాల అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పార్లమెంట్ ఎన్నికలలో వినియోగించిన ఈవీఎంలను భద్రపర్చిన గోదాం ను కూడా పరిశీలించి, నియమిత గోదాంకు తరలించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, హనుమకొండ, పరకాల తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, విజయ లక్ష్మీ, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీ శ్రీనివాస రావు, శ్యామ్ సుందర్, రజనీకాంత్, సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి క్రీడలలో మహిళా ఉద్యోగులు రాణించాలి

**ఏజిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి**

**భూపాలపల్లి, మహా :** మహిళ ఉద్యోగులు క్రీడల్లో రాణించాలని సింగరేణి ఏజిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి అన్నారు. భూపాలపల్లి లో గురువారం సింగరేణి కృష్ణ కాలనీ మినీ ఫంక్షన్ హాల్ లో వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ క్రీడల పోటీలను ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ,సింగరేణి చరిత్రలో తొలిసారిగా మైనింగ్, ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ విభాగాల్లో గణనీయంగా మహిళా ఆఫీసర్లు నియమితులయ్యారని ఏజిఎం అన్నారు. భూపాలపల్లి ఏరియా,రామగుండం 3 లను కలుపుకొని బాడీబిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ రీజినల్ మీట్ పోటీలను జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ .... డబ్ల్యూ పిఎస్ అండ్ జి ఎ క్రీడలు సింగరేణి సంస్థలో ప్రతి ఒక్కరిలో ఒక సెలబ్రేషన్ లాగా నిలుస్తాయన్నారు . క్రీడలు మనందరిలో మానసిక ఉల్లాసం, సానుకూలతను నింపుతాయి. మంచి ఆరోగ్యం, క్రమశిక్షణ, టీమ్ వర్క్ ను వికసింపజేస్తాయి. నేటి ఆధునిక జీవన విధానంలో వర్క్ లైఫ్ బ్యాలెన్స్ కోసం క్రీడల పాత్ర మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. వీరు పురుషులతో సమానంగా భూగర్భ గనుల్లో పనులు నిర్వహిస్తున్నారు. సింగరేణిలో మహిళా రెస్క్యూ టీమ్స్ కూడా ఏర్పాటు అయ్యాయి. ఈ అవకాశాలతో మహిళలు సింగరేణి లో అన్ని రంగాల్లో, ముఖ్యంగా క్రీడలలో, స్ఫూర్తిగా ముందుకు రావాలని సూచించారు. మహిళల పాత్రను మరింత ప్రోత్సహిస్తూ, మహిళా ఉద్యోగులు క్రీడల్లో విజయం సాధించాలని చెప్పారు. త్వరలో జరిగే కోల్ ఇండియా క్రీడా పోటీలలో సింగరేణి ని ముందు వరుసలో నిలబెట్టాలని, ఆత్మవిశ్వాసంతో పతకాలను గెలుచుకురావాలని కోరారు. సింగరేణి సంస్థలో ప్రతి ఏడాది లాగే ఈ క్రీడలను నిర్వహించడం ఆనందకరం. ఉద్యోగులు చెడు వ్యసనాలకు దూరంగా వుండి, క్రీడలు రోజు వారి మన కార్యకలాపాలలో భాగం చేసుకోవాలని సూచించారు.మనం ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు, పాల్గొనే ఉద్యోగులకు, అభినందనలు తెలియజేశారు.



# ఆరోగ్య కేంద్రాల భవన నిర్మాణంలో జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, మహా :** ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలు నిర్మాణంలో జాప్యం చేసే కాంట్రాక్టర్లుకు నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, వైద్య కళాశాల, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి నిర్మాణ పనులు, వైద్య సిబ్బంది సమయ పాలన, ఖాళీ పోస్టులు భర్తీ తదితర అంశాలపై పంచాయతి రాజ్, టిజిఎంఐడిసి, పంచాయతి రాజ్ ఇంజినీరింగ్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఆసుపత్రిలో గోడలపై గుట్కా, ఉమ్మి వేస్తున్నారని, దాని వల్ల అపరిశుభ్రంగా ఉంటుందని, వైద్య సేవలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పరిశుభ్రత పాటించాలని తెలిపారు. నిర్మాణంలో వచ్చే వ్యర్థాలు ఎప్పటి కపుడు తొలగించాలని సూచించారు. ప్రధాన ఆసుపత్రిలో విద్యుత్తు టు ఫేస్ నుండి త్రి ఫేస్ కు మార్చాల్సి ఉందని ప్రతిపాదనలు ఇవ్వాలని తెలిపారు. ఆసుపత్రి భవనాలు నిర్మాణంలో జాప్యం జరిగే కాంట్రాక్టర్లు కు నోటీసులు జారీ చేయాలని, స్పందించకపోతే బ్లాక్ లిస్టులో పెట్టాలని తెలిపారు. మహాదేవపూర్ ఆసుపత్రిలో ప్రసూతి వైద్యులు నియామకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్ కేర్ కేంద్రం నిర్మాణంలో జాప్యం జరుగుతుందని, ఇప్పటికే 2 నోటీసులు జారీ చేశామని పనులు ప్రారంభించకపోతే మళ్ళీ నోటీసు జారీ చేసి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గత సంవత్సరం పూర్తి కావాల్సి ఉందని ఇప్పటికే సంవత్సరం దాటి పోయిందని చర్యలు తీసుకోవాలని తెలిపారు. చాలా ప్రాధాన్యత పనులని జాప్యం చేయొద్దని సూచించారు.





# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ మహా;** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా గురువారం 10వ డివిజన్ కాపువాడ, 11 వ డివిజన్ లలో రూ.60 లక్షలతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రాధాన్యత పరంగా అన్ని డివిజన్ లలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని శంకుస్థాపన చేసిన ప్రతి పనిని సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, దేవరకొండ విజయ సురేందర్, అధికారులు, డివిజన్ అధ్యక్షులు కుమార్ యాదవ్, సంగీత్, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# బీసీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**పిలుపునిచ్చిన రాష్ట్ర మంత్రుల సమావేశంలో పాల్గొన్న కొండా సురేఖ**

**వరంగల్ మహా;** విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని తెలిపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కుట్రలను ప్రజలకు వివరించేందుకు రాష్ట్రంలోని బీసీలంతా సెప్టెంబర్ 15వ తేదీన కామారెడ్డికి లక్షలాదిగా తరలిరావాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించామని, అనంతరం బీసీలకు న్యాయం చేసేందుకు కృషి చేశామని గుర్తు చేశారు. గురువారం మంత్రుల నివాస సముదాయంలోని రాష్ట్ర రెవెన్యూ, ఐ అండ్ పీఆర్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో ఈ నెల 15 తేదీన కామారెడ్డి లో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకాటి శ్రీహరి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, శాసనసభ్యులు మదన్ మోహన్ రావు తదితరులతో మంత్రి సురేఖ సమావేశం అయ్యారు. కామారెడ్డి సభను పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అదే విధంగా పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నట్టు వారు తెలిపారు.





# సేవకు మారుపేరు సనాతన హిందూ సేవా సమితి

**వరంగల్ మహా;** మన సనాతన హిందూ సేవా సమితి ప్రారంభించి సంవత్సరం పూర్తి అయిందని, నిరు పేదలకు, ఆపదలో అభాగ్యులకు, ఏ ఆధారం లేని వృద్ధులకు, ఆదాయం లేని చిన్న దేవాలయాలకు, సందర్భాన్ని పురస్కరించుకొని సమాజం కోసం, మన వంతుగా ఏదైనా చేయాలనే సంకల్పం తో పుట్టిందే ఈ సనాతన హిందూ సేవా సమితి. కేవలం ఒకే ఒక్క సంవత్సరం లో 110 సేవా కార్యక్రమాలు దిగ్విజయంగా పూర్తి చేయడం మాములు విషయం కాదని దూర దృష్టి, ఎంతో మంది సహకారంతో ఎంతో సమయం కేటాయించి అందరం కష్టపడితే నే ఇన్ని కార్యక్రమాలు చేయగలిగామని మన సమితి ద్వారా సహాయం పొందిన ఎన్నో కుటుంబాలు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా నగర ప్రముఖులు దాతలు గ్రూప్ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.ఈ సందర్భంగా గురువారం సమితి నుండి చిన్న వయసు లోనే భర్త చనిపోయి, ఉన్న ఒక్క కొడుకు మానసిక వికలాంగుడు అయి ఇటు ఆరోగ్య సమస్యల తో పాటు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వరంగల్ నగరంలోని రామన్నపేట కు చెందిన సింగారపు లత కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం నిత్యావసర వస్తువులను అందించడం జరిగిందని సమితి వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్ తెలిపారు.

# దామెరకుంట బాలికల ఆశ్రమ పాఠశాల తనిఖీ

**కాటారం, మహా:** కాటారం మండలంలోని దామెరకుంట గ్రామంలో గల ఎస్సీ బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రత్యేక అధికారి, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ రాజశేఖర్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల ఆవరణ అంతా పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలలో డైనింగ్ హాల్, కూరగాయలను,వంటగదిని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యాభ్యాసం పై విద్యార్థులకు విలువైన సూచనలు ఇచ్చారు. అనారోగ్య విద్యార్థులకు వైద్యం అందించాలని సూచించారు. అనారోగ్యంగా ఉన్న విద్యార్థులు త్వరిత గతిన కోలుకోవడంపై ప్రాధాన్యత ఇవ్వాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు.



# గ్రేటర్ వరంగల్‌లో దంచి కొట్టిన వాన

**పొంగిపొర్లిన డ్రైనేజీలు,వీధులు జలమయం**

**వరంగల్ హన్మకొండ మహా;** గ్రేటర్ వరంగల్ నగరంలో వర్షం దంచి కొట్టింది. ఉదయం అంతా ఎండగా ఉండి, ఉక్కబోసింది. కాగా సాయంత్రానికి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. దీంతో వరంగల్, హనుమకొండ నగరాలలో వాన దంచి కొట్టగా ఆయా డివిజన్ల పరిధిలో ని డ్రైనేజీలు పొంగిపొర్లి వీధులు జల మయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరంగల్ నగరంలో పలుచోట్ల విద్యుత్తు సరఫరాకు కొంతసేపు అంతరయం కలిగింది. వర్షాల నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం, బల్దియా అధికారులు సూచించారు.





# భూపాలపల్లిలో భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తా

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి, మహా :** భూపాలపల్లి పట్టణంలో త్వరలోనే భగీరథ మహర్షి విగ్రహ ఏర్పాటుకు పూర్తిగా సహకరిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం భూపాలపల్లి పట్టణంలో సగర(ఉప్పర) కులస్తుల సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భగీరథ మహర్షి గంగను భూమిపైకి తీసుకువచ్చి ప్రజలకు అందించిన మహనీయుడని ఎమ్మెల్యే అన్నారు. ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం ద్వారా మన సమాజంలో నీటి ప్రాధాన్యతను, మహర్షి కీర్తిని భవిషత్తు యువతరానికి గుర్తు చేసే అవకాశం లభిస్తుందన్నారు. విగ్రహ నిర్మాణానికి అవసరమైన సహకారం అందించడానికి నేను ఎల్లప్పుడూ ముందుంటానని ఎమ్మెల్యే అన్నారు. ఆయన తపస్సు, కృషి, త్యాగం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. భగీరథుడి స్ఫూర్తితో సగరులు అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరు సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సగర కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సగర కుల పెద్దలు ఎమ్మెల్యేకు అందజేశారు.

# విధులలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కాటారం, మహా :** విధులలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్ట్ డాక్టర్ల జీతాలలో కోత విధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం మహదేవ్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రికి వచ్చే రోగుల హాజరు పట్టికను తనికి చేసి వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని, జనరల్ వార్డును, బ్లెడ్ స్టోరేజ్ యూనిట్ ను తనిఖీ చేసి రోగులకు అందుతున్న సేవల గ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొంత మంది కాంట్రాక్ట్ వైద్యులు విధులకు హాజరు కాకుండా జీత భత్యాలు పొందుతున్నట్లు గుర్తించిన జిల్లా కలెక్టర్ అలాంటి వారి జీతాలలో కోతలు విధించాలని ఆసుపత్రి సూపరిన్డెంట్ ను ఆదేశించారు. బ్లెడ్ స్టోరేజ్ యూనిట్ కు భవన నిర్మాణం పూర్తి అయ్యిందని సిబ్బందిని నియమిస్తామని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని తెలిపారు. అనంతరం బి.సి బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ వసతి గృహానికి కావలసిన ప్రహరీ గోడ నిర్మాణం, కిటికీలు, తలుపులు, మరమ్మత్తులు, మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టాలని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఆసుపత్రి సూపరిన్డెంట్ విద్యావతి, ఆర్.ఎం.ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## రాజీతోనే సమస్యలు పరిష్కరించ బడతాయి

### మట్టెవాడ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు

రాజీతో సమస్యలను పరిష్కరించు కోవాలని జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ అదాలత్ సెప్టెంబర్ 13వ తేదీన భూవివాదాలు వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, వైవాహిక కేసులు, ఆస్తి తగాదాలు, ఇలా అన్ని రకాల రాజీ పడదగిన సివిల్ తో పాటు క్రిమినల్ కేసులు జాతీయ లోక్ అదాలత్ నందు ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారం పొందవచ్చునని మరింత సమాచారం కోసం పోలీస్ అధికారులను సంప్రదించ వచ్చునని వరంగల్ మట్టెవాడ పోలీస్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.



## రౌడీ షీటర్లు పద్ధతి మార్చుకోకుంటే పీడియాక్టే

### ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్

**హన్మకొండ మహా:** రౌడీ షీటర్లు ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని లేకుంటే పీడీ యాక్ట్ అమలు చేయడం తప్పదని అలాగే శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని మడికొండ పోలీస్ స్టేషన్ సీఐ పుల్యాల కిషన్ రౌడీ షీటర్లను హెచ్చరించారు. గురువారం సాయంత్రం ఆయన మడికొండ పోలీస్ స్టేషన్ పరిధి లోని రౌడీషీటర్లను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వారి ప్రస్తుత జీవన శైలి గురించి అడిగి తెలుసుకున్నారు. సత్ప్రవర్తనతో మెలగాలని, అసాంఘిక కార్యకలాపాల జోలికి వెళ్లరాదని వారికి హితవు పలికారు. పోలీసుల పరంగా రౌడీషీటర్ల పై పూర్తిస్థాయి నిఘా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్లు, పాల్గొన్నారు.

### ఆడుకుంటూ కుప్పకూలిన

## విద్యార్థి మృతి

**హన్మకొండ మహా;** హన్మకొండ నగరం నయీంనగర్ లోని తేజస్వీ హైస్కూల్లో పదోతరగతి చదువు తున్న పోలేపల్లి జయంత్ వర్ధన్ (15) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. స్కూల్ మైదానంలో విద్యార్థుల తో కలిసి ఆడుకుంటూనే అకస్మాత్తుగా కింద పడిపోయాడని తెలుస్తోంది. విద్యార్థి ముక్కు, చెవి నుంచి రక్తం రావడంతో గుర్తించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించగా,మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయారు. విద్యార్థి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న తల్లిదండ్రులు తమ కుమారుడి మృతికి పాఠశాల యాజమాన్యమే కారణమని కుటుంబ సభ్యులు, బంధువులు, విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్కూల్ వద్ద హనుమకొండ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతి చెందిన విద్యార్థి జయంత్ తండ్రి పోలెపల్లి రవి ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఫిర్యాదు మేరకు స్కూల్ యజమాన్యంపై కేసు నమోదు చేశామని హనుమకొండ ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్ తెలిపారు. అనంతరం పోలీసులు జయంత్ మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం లో పోస్టుమార్టం పూర్తి కాగానే కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సంఘటన పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు.

## పిప్పర్ వాడలో మంత్రి జూపల్లితో కంది శ్రీనివాస రెడ్డి





**ఆదిలాబాద్ మహా :** గురువారం ఆదిలాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ , పర్యాటక శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు భోరజ్ మండలం పిప్పర్ వాడ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్దిదారుల గృహ ప్రవేశ కార్యమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి ఇళ్లను ప్రారంభించారు. మంత్రి తో పాటు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి కార్యక్రమానికి హాజరయ్యారు. జోరు వర్షంలోనూ గొడుగు సాయంతో గ్రామంలో కాలినడకన ఇందిరమ్మ ఇండ్లను సందర్శించారు.



## ఇది ప్రజా ప్రభుత్వం

### ప్రజలు మెచ్చే ప్రజాపాలనే లక్ష్యం

రాష్ట్రంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులుండవు
ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే సహించం
బోథ్ పర్యటనలో మంత్రి జూపల్లి వ్యాఖ్యలు

**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లా లో తెలంగాణ రాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ , పర్యాటక శాఖ, ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించారు..బోథ్ నియోజకవర్గ కేంద్రంలో అధికారులు స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు.బోథ్ మండల కేంద్రం లోని ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ప్రారంభించిన అనంతరం బాలికల రెసిడెన్సియల్ పాఠశాల లో నూతన డార్మెటరీని ప్రారంభించారు.తర్వాత పరిచయ గార్డెన్ లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్ లో పాల్గొని లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను, వివిధ పథకాలకు సంబంధించిన మంజూరు పత్రాలను అందించారు.ప్రజా ప్రభుత్వం లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు. అధికారులు కూడా ప్రజల నుండి ఏ దరఖాస్తు వచ్చిన వెంటనే పరిష్కరించాలని అనవసరంగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు బిల్లులకు సంబంధించి ఎవరికీ



ఒక్క రూపాయి కూడా ఇచ్చే అవసరం లేదని ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే 9848014089 కి కాల్ చేయాలనీ చెప్పారు.బోథ్ ప్రాంతం అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.

**సొంతిల్లు ఓ కల**

అనంతరం ఇంద్రవెల్లి మండల కేంద్రాన్ని సందర్శించారు. స్థానిక మార్కెట్ యార్డ్ లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇల్లు అనేది ఓ గౌరవమని ఓ భరోసా అని అన్నారు. ప్రతీ ఒక్కరికి సొంత ఇల్లు ఓ కల అని కొందరికి నెరవేరితే మరికొందరు పేదలకు కలగానే మిగిలిపోతున్నతరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లతో వారి కల నెరవేర్చిందన్నారు. ప్రభుత్వ చట్టం ప్రకారమే ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎక్కడైనా అనర్హులకు ఇల్లు మంజూరైతే అధికారులు లేదా తమ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

**స్మృతి వనం**

అటు తర్వాత ఇంద్రవెల్లిలోని అమరుల స్థూపంవద్ద స్మృతి వనాన్ని ఆయన ప్రారంభించారు. భూమి కోసం విముక్తి కోసం దోపడికి వ్యతిరేకంగా తిరగబడి అసువులు బాసిన అమరవీరుల స్మారకార్థం ఇంద్రవెల్లిలో స్మృతి వనాన్ని ఏర్పాటు చేయాలన్నది ఇక్కడి గిరిజనుల చిరకాల స్వప్నమని, ఎట్టకేలకు ఆ కల నెరవేరిందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సీఎంగా అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపాన్ని స్మృతి వనంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, . అవసరమైన నిధులను కూడా వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. కోటి రూపాయలతో స్మృతి వనాన్ని అభివృద్ధి చేశామని తెలిపారు. ఈ స్మృతి వనం వద్ద ఏటా ఆదివాసి అమరులకు స్వేచ్ఛా వాతావరణంలో నివాళులు అర్పించుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని చెప్పారు.అనంతరం గిరిజన సంక్షేమ శాఖ,సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ఉట్నూర్, ఆద్వర్యంలో ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ. 10 లక్షల విలువగల ట్రైకార్ యూనిట్ల పంపిణీ చేశారు.

## ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వైద్య శిబిరం




**కాటారం, మహా :** కాటారం ట్రైబల్ బాయ్స్ హాస్టల్లో గురువారం వైద్య అధికారిని డాక్టర్ ఎం మౌనిక ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైధ్య ఆరోగ్య శిబిరంలో పిల్లలకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.విద్యార్థులకు వ్యాధుల పట్ల, పిల్లలకు ముఖ్యంగా పర్సనల్ హైజిన్ వ్యక్తిగత పరిశుభ్రత గురించి,హ్యాండ్ వాషింగ్ గురించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వంటశాలను, వాష్ రూమ్స్ ను శానిటేషన్ను పర్యవేక్షించారు. పిల్లలకు తాగునీటిని శుభ్రమైన నీటిని ఇవ్వాలని తెలియజేయడమైనద వండిన పాత్రల మీద తాగే నీటి మీద మరియు వండిన పదార్థాల మీద ఎల్లప్పుడూ మూతలు ఉంచాలని అవగాహన కల్పించారు. పిల్లలకు సరియైన పౌష్టికాహారాన్ని అందించాలని,క్రీడల పట్ల వారికి ఆసక్తి పెంచాలని ఉదయము, సాయంత్రము యోగా చేయించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ టి సమ్మయ్య ప్రిన్సిపల్, ఆశా కార్యకర్తలు పద్మ,లలిత ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్

**వరంగల్ మహా;** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తన బృందంతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. కళాశాలలో జరిగిన రోబోటిక్స్ సైన్స్ వర్క్ షాప్ పై రిపోర్ట్ ను అందజేస్తూ భవిష్యత్తులో విద్యార్థులకు మరింత అవకాశాలు కల్పిస్తామని, దానికి వారి నుంచి సహకారాన్ని కోరుకుంటూ కళాశాల విశేషాలను పంచుకుంటూ కళాశాలలో పూర్తిస్థాయిలో 100% అడ్మిషన్లు జరిగాయని బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు కళాశాలలో ఉన్నారని కావున తరగతి గదుల నిర్మాణం, కంప్యూటర్లతో కూడిన ల్యాబ్ సౌకర్యం, పోటీ పరీక్షలకు అనుగుణంగా పుస్తకాలను, క్రీడా పరికరాలు లాంటి సౌకర్యాలను అందించవలసిందిగా కలెక్టర్ కు విజ్ఞప్తి చేయడం జరిగింది. కలెక్టర్ పిల్లల్ని ఆశీర్వదిస్తూ ఇలాంటి వర్క్ షాప్ లు మరిన్ని నిర్వహించాలని విద్యార్థులకు ఉపయోగపడే ఏ కార్యక్రమమైనా ప్రభుత్వం తరపున సహకారం ఉంటుందని తెలియజేస్తూ వారిని అభినందించారు.

## చర్చ్ అభివృద్ధికి కృషి చేస్తా...

### మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

**వరంగల్ మహా;** వరంగల్ తూర్పు అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఐపిసీ చర్చ్ క్రీస్తు పురం పోచమ్మ మైదాన్ సంఘం వారు గురువారం కలిశారు. సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 19..20 తేదీల్లో చర్చ్ నూతన మందిర ప్రతిష్ట కు రావాలని నరేందర్ ను ఆహ్వానించడం జరిగింది. ఈ ఆహ్వానం అందుకున్న నరేందర్ సానుకూలంగా స్పందించి మందిరానికి తప్పకుండా వస్తానని నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి ఎమ్మెస్ సామ్యూల్,



సంఘ పెద్దలు చుంచు కృష్ణ, చెంచు మల్లేష్ , జున్ను ప్రేమ్ రాజ్, జంగమూర్తి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ముఖ్య నాయకులు చుంచు వంశీ, సింగారం సురేష్, గణిపాక అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### నేడు రాష్ట్ర ఐటీ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## మహాముత్తారంలో పర్యటన

**కాటారం, మహా :** మహాముత్తారం మండలంలో శుక్రవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదెల శ్రీధర్ బాబు పర్యటిస్తున్నట్లు పిఎ ఆకుల చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 2 కోట్ల 30 లక్షలతో నిర్మించిన కేజిబివి జూనియర్ కాలేజ్ భవనమును ఉదయం 1100 గంటలకు ప్రారంభిస్తారు. అక్కడే పోలారం, కొర్లకుంట, మహబూబ్ పల్లి, నిమ్మగూడెం, ములుగు పల్లి, మాదారం నూతన గ్రామ పంచాయతీ భవనాలకు, 6 అంగన్వాడీ నూతన భవనాలకు, 70 లక్షల సిఆర్ఆర్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారని పిఎ తెలిపారు. మధ్యాహ్నం 100 గంటలకు రూ 20 లక్షలతో బోర్లగూడెం గ్రామం లో నూతన గ్రామపంచాయతీ భవనానికి నిర్మాణానికి, అంగన్వాడి నూతన భవనానికి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

### విద్యార్థులకు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి : ఏబీవీపీ ధర్నా

**కాటారం, మహా :** మహాదేవపూర్ మండల కేంద్రంలో విద్యార్థులకు పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్,స్కాలర్షిప్లు మంజూరు చేయాలని ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా,రాస్తారోకో నిర్వహించారు. ఏబివిపి మహదేవపూర్ నగర కార్యదర్శి పేట సాయి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం పేద మధ్యతరగతి విద్యార్థులు ఇబ్బందుల గురవుతున్నారని అన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ అనేది విద్యార్థుల హక్కు ఇచ్చే బిక్ష కాదు అది మీరు గుర్తుపెట్టుకోవాలి రాష్ట్ర ముఖ్యమంత్రి గారు విద్యార్థులు గోసలు పడుతుంటే ఏమాత్రం చలనం లేకుండా వ్యవహరిస్తున్నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నిర్వహిస్తూ రాష్ట్రాన్ని రాష్ట్ర ప్రజలను కేవలం మాటలతో మభ్యపెడుతూ రోజులు గడుపుతున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏబీవీపీ ఒకటే చరిస్తుంది విద్యార్థులకు రావాల్సినటువంటి స్కాలర్షిప్స్ మరియు విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో విద్యార్థి పరిషత్ పెద్ద ఎత్తున నిరసనలు ధర్నాలు కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేయడం జరిగింది. సాయికిరణ్,మణికంత, వరుణ్ పాల్గొన్నారు.

### నియోజకవర్గం అభివృద్ధి విషయంలో

## రాజీ పడేది లేదు

### దశల వారీగా కాలనీ బస్తీ లలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

### వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామం ఆర్సీఎం చర్చ్ సమీపంలో ఎస్డబ్లుజీ పైప్ లైన్, సీసీ రోడ్డు తో పాటు డ్రైనేజ్ నిర్మాణ పనుల కోసం రూ.1 కోటి 10 లక్షల నిధులను మంజూరు చేయించి, గురువారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం పైడిపల్లి గ్రామ శివారు లో హిందూ స్మశాన వాటిక లో మౌనిక వసతుల కోసం 18 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజా సౌకర్యాల మెరుగుదల మా లక్ష్యం. ఈ పనులు పూర్తి అయితే నీటి సమస్యతో పాటు రహదారి సమస్య కూడా పరిష్కారమవు తుంది. ప్రతి వాడా, ప్రతి వీధి అభివృద్ధి దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రజల సహకారం ఉంటే త్వరలోనే పైడిపల్లి గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తూర్పాటి సులోచన



సారయ్య, జున్ను షిభరాణి అనిల్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు జన్ను సుధాకర్, జన్ను అరుణకర్, సీనియర్ నాయకులు బుద్దే పెద్దన్న, బిబిలి సంపత్, చిలుక రవికుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు గాదె రాము, డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీజీపిఎస్సీని ప్రక్షాళన చేయాలి

### గ్రూప్ వన్ అభ్యర్థులకు న్యాయం చేయాలి: మంద శ్రీకాంత్ ఎస్ఎఫ్ఐ

**హన్మకొండ మహా;** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ని ప్రక్షాళన చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం కాకతీయ యూనివర్సిటీ ప్రిన్సిపల్ ఆఫీస్ నుండి మొదట వరకు ర్యాలీగా ప్రభుత్వ దిష్టి బొమ్మ తో వచ్చి మొదటి గేటు ముందు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టిబొమ్మ ను దగ్ధం చేసే క్రమంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని గ్రూప్ వన్ పరీక్షల అవకతకుల పై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అలాగే వివాదాలకు నిలయంగా ఉన్న టీజీ పీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూపు వన్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గతంలో టీజీపీఎస్సీ చేసిన తప్పిదల వల్ల రెండుసార్లు గ్రూపు వన్ పరీక్షలు ఫిలిమ్స్ రద్దయిందని గుర్తు చేశారు. మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన గ్రూపు 1 మెయిన్స్ పరీక్ష హాల్ టికెట్ల దగ్గరనుంచి మూల్యాంకనం వరకు వరుస వివాదాలకు టీజీపీఎస్సీ కేంద్ర బిందువు అయిందన్నారు. నిరుద్యోగ యువత లక్షలాది రూపాయలు కోచింగ్ సెంటర్లలో వెచ్చించి శిక్షణ పొంది పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు. ఈ క్రమంలో పారదర్శకంగా నియామకాలు చేపట్టాల్సిన టిజిపిఎస్సి వివాదాలు సూచించే విధంగా వ్యవహరిస్తు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని కాంగ్రెస్ సర్కార్ వరుస తప్పిదాలతో లక్షలాది మంది నిరుద్యోగ యువతను మోసం చేస్తుందన్నారు. పరీక్ష నిర్వహించినప్పటి నుంచి అనేక అనుమానాలకు తావిచ్చిన టీజీపీఎస్సీ పై ప్రభుత్వం సమీక్ష నిర్వహించలేదన్నారు. పరీక్ష పత్రాలను నిపుణులైన ప్రొఫెసర్లతో మూల్యాంకనం చేయించాలన్నారు. తెలుగు మీడియం పేపర్లను తెలుగు మీడియం వారితోనే చేయించాలని ఇంగ్లీష్ మీడియం పేపర్లను ఇంగ్లీష్ మీడియం కు సంబంధించిన నిపుణులతో మూల్యంకనం చేయించాలన్నరూ ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎందుకు నోరు విప్పడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి గ్రూపు 1 పరీక్షల అవతలపై ప్రభుత్వం విచారణ చేపట్టి దీనికి కారణమైన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షాన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ జిల్లా సహాయ కార్యదర్శి బిరెడ్డి జస్వంత్ జిల్లా కమిటీ సభ్యులు చెన్నూరీ సాయికుమార్ పవన్ కుమార్ మల్లేష్ రాహుల్ రణదీప్ రాజ్ కుమార్ సందీప్ వినయ్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాటయోధులకు ఘనంగా నివాళులర్పించిన సీపీఐ



**బెల్లంపల్లి, మహా:** తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాల సందర్భంగా పోరాటయోధులకు సిపిఐ రాష్ట్రకంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ శ్రేణులు ఘనంగా నివాళులుఅర్పించారు. గురువారం నాడు తెలంగాణసాయుధ పోరాటంలో అమరులైన వారి త్యాగా లను గుర్తు చేసుకుంటూ సిపిఐ పార్టీ కార్యాలయంలో పతాకావిష్కరణను చేసి ఆయన మాట్లాడుతూ దేశముఖ్ లు, జమీందారులు ,భూస్వాములు రజాకార్ల కు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం "బాంచన్" అనే ప్రజలతో బంధూక్ లను పట్టించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ దేనని గుర్తు చేశారు. తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా పది లక్షల ఎకరాలు భూమిని భూమిలేని రైతాంగానికి నిరుపేదలకు పంచడం జరిగిందని,భూస్వాముల చెర నుండి 3000 గ్రామాలను విముక్తి చేయడం చరిత్రలో లెక్కించదగిన సువర్ణ అక్షరాల కాలంగా సీపీఐ పార్టీ ఘనత సాధించింది అన్నారు. సాయిధ పోరాటంలో రజాకార్లు తుపాకీ గుండులను నెహ్రూ,పటేల్ సైన్యాలకు ఎదురొడ్డి పోరాడిన ఘన చరిత్ర కమ్యూనిస్టులదని పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టులు అమరులయ్యారని గుర్తుచేశారు. తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలోఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకస్థానం ఉందని తెలంగాణరైతాంగ సాయుధ పోరాట యోధులకు మాజీ శాసనసభ్యులు కస్తాల రామకృష్ణ,రా మకృష్ణ శాస్త్రి, బాశెట్టి గంగారాం, ఎక్స్ ఎమ్మెల్సీ పోతుగంటి పోశెట్టి, గుండా సదాశివ్, వెన్నెల ఎల్లయ్య, జి కిషన్ రావు తదితరులు నాయకత్వం వహించారని,ప్రపంచ చరిత్రలో సాయుధ పోరాటం సువర్ణ అక్షరాలతో లిఖించబడినదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బి పూర్ణిమ,సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, టౌన్ పార్టీ అసిస్టెంట్ కార్యదర్శి బొల్లం తిలక్, గుండా చంద్ర మాణిక్యం బికేఎంయూ జిల్లా కార్యదర్శి,బొల్లం సోనీ,ఎన్ఎఫ్ఐ డబ్ల్యు అధ్యక్షులు అక్క పెల్లి బాపు, బికేఎంయు జాతీయ కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం,జిల్లా సమితి సభ్యు లు,బెల్లంపల్లి టౌన్ కౌన్సిల్ సభ్యులు ఉప్పుల శంకర్, శనిగారపు రాజేందర్,బొంకూరి రా చందర్, కే రాజమల్లు, పి స్వామి దాస్, గోలేటి రాయలింగు, గుండా ప్రశాంత్, బూర్ల సమ్మయ్య,జూపాక కొమురయ్య,కే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష




**ఆదిలాబాద్ మహా:** ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఆయా శాఖల అధికారులతో భారీ వర్షాలకు నష్టం వాటిల్లిన వాటిపై ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రజా ప్రతినిధులు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా జిల్లాలో భారీ వర్షాలకు వరదలకు నష్టం వాటిల్లిన పంట వివరాలను మంత్రికి వివరించారు. వ్యవసాయ శాఖ లో 17, 496 ఎకరాలు, 12,775 మంది రైతులకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఆర్ అండ్ బి మిషన్ భగీరథ, , పంచాయితీరాజ్, టీడబ్ల్యూడి, ఐటిడిఏ, మున్సిపల్, ఇరిగేషన్, ఎన్పీడీసీఎల్ శాఖలకు సంబంధించిన నష్టం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జిల్లాలో నష్టం వాటిల్లిన నివేదికను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, ఏ ఒక్క రైతుకు నష్టం జరగకుండా అన్ని సహాయక చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. అలాగే రిమ్స్ ఆసుపత్రి లో పెండింగ్ లో ఉన్న పనులను వైద్యఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.ఈ సమావేశంలో ఎంపి నగేష్,ఎమ్మెల్యే శంకర్, ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి,జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అడిషనల్ కలెక్టర్ శ్యామల దేవి,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13 నుంచి ఉద్యమకారుల భరోసా బస్సు యాత్ర



**రంగారెడ్డి జిల్లా మహా:** తెలంగాణ పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, ఇస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని చీమ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్, పిలుపుమేరకు గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టియుఎఫ్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన, విలేకరుల సమావేశం చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈనెల 13 తారీకు శనివారం ఉద్యమకారుల భరోసా బస్సు యాత్రను ప్రారంభించడం జరుగుతుంది. 584 మండలాల కేంద్రంలో భరోసా బస్సు యాత్ర కొనసాగుతుంది, ప్రతి ఒక్క ఉద్యమకారులతో ముఖాముఖి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలి... తెలంగాణ పోరాటంలో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, ఇస్తానన్న రాష్ట్ర ప్రభుత్వం, ఈ యొక్క హామీని స్థానిక సంస్థల ఎన్నికల ముందే నెరవేర్చాలని సమావేశంలో తెలపడం జరిగింది. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, ఉద్యమకారులకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జెనిగె విష్ణువర్ధన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోసుపల్లి వీరేష్ కుమార్, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు జోర్క రామ్ ముదిరాజ్, స్థానిక ఇబ్రహీంపట్నం మండల ఉద్యమకారులు పాల్గొన్నారు.

# సాదా బైనామా అమలుకు దారి సుగమం



**షాద్ నగర్, మహా:** సాదా బైనామా అమలుకు దారి సుగమం అయ్యిందని,ఇందుకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పెద్ద మనసుతో అలోచించి చారిత్రక నిర్ణయం తీసుకుందని ఇది హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు...గురువారం క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి సాదాబైనామాలు,మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వాటి గురించి తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,,,రాష్ట్ర ప్రభుత్వం సాదా బైనామా అమలుకు ఒక పరిష్కారం మార్గం చూపడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.భాగంగా 9 లక్షల దరఖాస్తులు పరిష్కారం కానున్నాయని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.2020 నాటికి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న సాదా బైనామాల అంశంతో ప్రభుత్వం ఓ నిర్ణయానికి వచ్చిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అలాగే మున్సిపాలిటీ అభివృద్ధిలో మరిన్ని నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా 4కోట్ల నిధులతో 7,9,10,వార్డులలో పార్కుల నిర్మాణం చేపట్టబోతున్నామని ఎమ్మెల్యే అన్నారు.హెచ్ఎమ్.డివి. నుండి అదనంగా మరమ్మతుల కోసం రూ.2కోట్ల 80 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.తద్వారా మున్సిపాలిటీలో శరవేగంగా అభివృద్ధి జరుగుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కావాలసినన్ని నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు .ఈ విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కే చెన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి, వీరేశం, హరినాథ్ రెడ్డి, సుదర్శన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, నరసింహ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి, గిరిజన నేత రఘునాయక్, ముబారక్ అలీ ఖాన్, లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య భవన్‌లో సీతారం ఏచూరి ప్రథమ వర్ధంతి



**ఆదిలాబాద్ మహా :** నిత్యం ప్రజాసమస్యలపైనే ఆలోచిస్తూ వారి హక్కుల కోసం పోరాటం చేపిన మహనీయుడు మాజీ సీపీయం జాతీయ ప్రధాన కార్యదర్శి దివంగత సీతారం ఏచూరి అని పార్టీ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య భవనంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభను నిర్వహించారు.ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. ప్రమాదంలో ప్రజాస్వామ్యం సెమినార్ నిర్వహించారు. ఏచూరి విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో క్రియాశీలంగా వ్యవహరించారని ఆయన అన్నారు. భారత రాజకీయాల్లో అనునిత్యం ప్రజాపక్షం వహిస్తూ అనేక పోరాటాలను నడిపారన్నారు.భారత ప్రజాస్వామ్యాన్ని భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసే కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాలపై సైద్ధాంతికంగా పోరాడుతూనే దేశంలోని లౌకిక ప్రజాస్వామ్య శక్తులను ఐక్యం చేసే పోరాటం చేసారని గుర్తు చేసారు. ఏచూరి స్పూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై పోరాటాలను నిర్వహించాలని అన్నారు.భారత దేశంలో కార్మిక వర్గ రాజ్యాన్ని సాధించేందుకు పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. లౌకిక ప్రజాస్వామ్య రక్షణకై పోరాడటమే ఏచూరి కి నిజమైన నివాళి అని అందుకు పార్టీ శ్రేణులు కృషి చెయ్యాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లంకా రాఘవులు, అన్నమొల్ల కిరణ్, సీనియర్ నాయకులు బండి దత్తాత్రి ,జిల్లా కమిటీ సభ్యులు మంజుల , స్వామి , లంకా జమున ,కోవే శకుంతల ,పంచపుల విజయ, గంగారాం, ఆశన్న ఆరిఫా,గంగాసాగర్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు అందుబాటులో యూరియా

### ప్యాక్స్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



**ఆమనగల్లు, మహా:** కడ్తాల మండల కేంద్రంలో రైతన్నలు ఎవరు ఆందోళన చెందవద్దని ప్రస్తుతం అందుబాటులో 20 టన్నుల యూరియా రైతులకు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉంచామని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్లు, కడ్తాల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా తెలిపారు. గురువారం రైతులకు టోకెన్లను అందజేసి యూరియా పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. రైతులు ఎవరు ఆందోళన చెందకుండా వారి వారి టోకెన్లు తీసుకెళ్లి యూరియాను తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, ఆమనగల్లు ఏఎంసీ డైరెక్టర్ నరేష్ మండల వ్యవసాయ అధికారినీ కవిత సిబ్బంది పద్మాకర్ తదితరులు ఉన్నారు.

# రైతులకు యూరియా పంపిణీ చేసిన చైర్మన్ పాండు రంగారెడ్డి



**రంగారెడ్డి జిల్లా మహా :** ఉప్పరిగూడ సొసైటీ ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగిందని పిఎసిఎస్ చైర్మన్ అన్నారు. ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు యూరియా బస్తాల పంపిణీ చేశారు. సంఘం చైర్మన్ ఏదుల పాండురంగారెడ్డి మాట్లాడుతూ... ఇప్పటివరకు ఈ యొక్క సొసైటీ ద్వారా 7000 బస్తాల యూరియా రైతులకు పంపిణీ చేయడం జరిగింది. రానున్న రోజుల్లో రైతులకు సరిపడా యూరియా అందించే విధంగా సహకారం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి రైతులకు యూరియా కొరత లేకుండా అందించాలని ఆయన కోరారు... కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సరిపడా యూరియా అందిస్తే బాగుంటుందని, ఇంకో వారం పది రోజులు వరకే సీజన్ ఉంటుంది. కావున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి సరిపడా యూరియా సరఫరా చేయాలని ఉప్పరిగూడ పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, డైరెక్టర్లు, రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూ జేఎఫ్ జిల్లా 3 మహాసభల కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ మహా ;** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానకి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.ఈనెల 26వ తేదీన రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలు జరగనున్నాయి. మహాసభల సందర్భాన్ని పురస్కరించుకొని రాజేంద్ర నగర్ డివిజన్ టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు గురువారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆయన నివాసంలో కలిసి ఎమ్మెల్యే చేతులమీదుగా మహాసభల కరపత్రాన్ని విడుదల చేయించారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని ఆయన నివాసంలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు అయినను కలిసి 3 జిల్లా మహాసభలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ నేషనల్ కమిటీ సభ్యులు దేవేందర్, టిడబ్ల్యుజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు కలాల్ సుదర్శన్ గౌడ్, మెతుకు శ్రీనివాస్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు గోపాల్, బుచ్చన్న ,ఉపాధ్యక్షులు ప్రభాకర్, సలహాదారు యాదయ్య, ప్రచార కార్యదర్శి జ్ఞానేశ్వర్, సహాయ కార్యదర్శులు యాదగిరి, శ్రీనివాస్, సతీష్ బాబు,విక్రమ్, విజయ్, సుధీర్ కుమార్, అనిల్ కూమార్, శ్రీకాంత్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలుకు రైతులను సిద్ధం చేయాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, మహా :** మంచిర్యాలజిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి జిల్లా మార్కెటింగ్ అధికారి షాబొద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా రవాణా అధికారి సంతోష్కుమార్, జిల్లా అగ్నిమాపక అధికారి, పోలీసుశాఖ అధికారి, సి.సి.ఐ. ప్రతినిధులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు రైతులను సిద్ధం చేయాలని సూచించారు. 202526 సంవత్సరానికి గాను పత్తి పంట కనీస మద్దతు ధరకు క్వింటాల్ కు 8110 రూపాయలుగా నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. గతానికి ఇప్పటి ధరలకు పోలిస్తే క్వింటాల్ కు 589 రూపాయలు పెరిగిందని వెల్లడించారు. వ్యవసాయ నివేదిక ప్రకారం 202526లో జిల్లాలో 1 లక్షా 61 వేల 193 ఎకరాలలో పత్తి పంట సాగవుతుందని చెప్పారు. తద్వారా 13 లక్షల 33 వేల 811 క్వింటాళ్ళ పత్తి పంట దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు వివరించారు. జిల్లాలో సి.సి.ఐ. ద్వారా 4 పత్తి కొనుగోలు కేంద్రాలు, 11 జిన్నింగ్ మిల్లులను ప్రతిపాదించామని అన్నారు. జిల్లాలో ఒక్క రోజులో 20 వేల క్వింటాళ్ళు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. పత్తి కొనుగోలు, బిల్లుల చెల్లింపులకు ఆధార్ కార్డు ఐరిస్, వేలిముద్రలతో అనుసంధానం జరిగి ఉండాలని అధికారులకు సూచించారు. సి.సి.ఐ. ద్వారా పట్టాదారులు, కౌలుదారులు, నాన్‌డియస్ రైతులకు అవకాశం కల్పించడం జరుగుతుందని చెప్పారు. రెవెన్యూ, వ్యవసాయ, పోలీస్, సి.సి.ఐ. శాఖల అధికారులు, రైతుల తరుపున ఒక ప్రతినిధితో లోకల్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.కమిటీ సభ్యులు కొనుగోలు ప్రక్రియ, నాణ్యత పరిశీలన, రైతు సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన పత్తిని రవాణా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. పత్తి రవాణా సమయంలో వాహనాలను అడ్డుకునే అనధికారులు, దళారులపై చట్ట రీత్యా చర్యలు తీసుకొని పి.డి. యాక్టు నమోదు చేయడం కొరకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. తూనికలు, కొలతల శాఖ ఆధ్వర్యంలో వేబ్రిడ్జ్ వద్ద బరువులో ఎలాంటి తేడాలు లేకుండా పరిశీలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు అగ్నిమాపక శాఖ నిబంధనల ప్రకారం ఏర్పాట్లు చేయాలని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు, జిన్నింగ్ మిల్లులను సందర్శించి అగ్ని నిరోధక ఏర్పాట్లను పరిశీలించి నివేదిక అందించాలని వివరించారు. సి.సి.ఐ. ఆధ్వర్యంలో రైతుల ఫిర్యాదులు, సందేహాల కొరకు వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సి.సి.ఐ. ఆధ్వర్యంలో తేమ శాతం పరిశీలన రిజిస్టర్లు నిర్వహించాలని, మార్కెటింగ్ శాఖకు కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అదనపు సిబ్బందిని అందించడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 1 నుండి 31 వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలలో పత్తి కొనుగోలు ప్రక్రియపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఈ కార్యక్రమానికి రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సప్ప గూడలో కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ

### మండల అధ్యక్షులు జంగా నరసింహ




**షాద్ నగర్, మహా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డుల లబ్ధిదారులకు మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ ఆధ్వర్యంలో గురువారం నాడు రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగా నరసింహ హాజరై 51 మంది లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 ఏళ్ల కాలంలో టీఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని అలాగే రేషన్ కార్డులు ఇవ్వలేదని, మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి చూపించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావాలి కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ నిరటి రవీందర్ గ్రామ అధ్యక్షులు జగ్గ శేఖర్ నిరటి శివ కుమార్ , నీరటి రవి, నరేందర్ అశోక్, చందన్, యాదయ్య, మల్లేష్, బాలరాజ్, రవి కావాలి లింగం హిళలు తదితరులు పాల్గొన్నారు.

# టిడబ్ల్యూజెఎఫ్ కరపత్రాన్ని ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**ఆమనగల్లు, మహా:** టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయడానికి ఈనెల 26న మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కందుకూరు మండలంలోని శుభం గార్డెన్లో నిర్వహించే బహిరంగ సభ కరపత్రాన్ని గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా తన నివాసంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, ప్రతిరోజు జర్నలిస్టులు ప్రచురించే వివిధ సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులను నేతలను మేల్కొల్పుతూ పరిష్కారం చేయడంలో వారి పాత్ర వెలకట్టలేమని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో నా వంతుగా ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు చంద్రశేఖర్, అమనగల్లు బ్లాక్ సమన్వయ కమిటీ అధ్యక్షులు యూనుస్, సమన్వయ కమిటీ ఉపాధ్యక్షులు కాడిగే. చంద్రకుమార్, బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్,గౌరవ అధ్యక్షులు రాచాలపల్లినరసింహ,ఉపాధ్యక్షులు చప్పిడి తిరుపతి, పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్,అమనగల్లు మార్కెట్ కమిటీ చైర్మెన్ యాటా గీత నరసింహ, వైస్ చైర్మెన్ గూడూరు భాస్కర్ రెడ్డి,వెంకటరెడ్డి, అంబేద్కరిస్ట్ జి.సుధాకర్,లు ఉన్నారు.

# సొంతింటి కల సాకారం కొరకు బొగ్గు గనులపై బ్యాలెట్

### మందమర్రి ఏరియాలో ఓటింగ్ లో పాల్గొన్న కార్మికులు



**మందమర్రి, మహా :** సొంతింటి కల సాకారం కొరకు సింగరేణి కాలరీస్ కంపెనీ మందమర్రి ఏరియా బొగ్గు గనులపై గురువారం సిఐటియు వినూత్న రీతిలో బ్యాలెట్ నిర్వహించింది. సింగరేణి వ్యాప్తంగా సిఐటియు ఇచ్చిన పిలుపు మేరకు మందమర్రి ఏరియాలో గనుల ఆవరణలో బ్యాలెట్ బాక్స లను ఏర్పాటుచేసి మీకు సొంతిల్లు కావాలా /సింగరేణి క్వార్టర్ కావాలా ఏదో ఒక దానికి ఓటు వేయాలని కార్మికులకు కోరారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మందమర్రి బ్రాంచి అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి, ప్రధాన కార్యదర్శి అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో 30 నుండి 40 సంవత్సరాల వరకు విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కార్మికులకు సొంత ఇల్లు లేక అద్దె భవనాలలో జీవిస్తున్నారని అన్నారు. ఉద్యోగం చేస్తున్న క్రమంలో వచ్చిన జీతాలు పిల్లల చదువులకు, బ్యాంకు రుణాలకు, ఇంటి ఖర్చులకు సరిపోయాయని వెల్లడించారు. కార్మికుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని తమ యూనియన్ కార్మికులకు సొంతిల్లు కావాలా, కంపెనీ గృహం కావాలా అని సింగరేణి ఉద్యోగులతో అభిప్రాయ సేకరణ చేస్తుందని పేర్కొన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికలలో తమ యూనియన్ ను గెలిపిస్తే సొంతింటి కల సహకారం చేస్తామని హామీ ఇచ్చిన వారు నోరు మెదపడం లేదని విమర్శించారు. కార్మికులను ఈ ఓటింగ్ లో పాల్గొనకూడదని సింగరేణి గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం, యాజమాన్యంతో కలిసి అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. అయినప్పటికీ ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్ మెంట్ లలో ఓటింగ్ లో పాల్గొని విజయవంతం చేసిన సింగరేణి ఉద్యోగులకు వారు విప్లవాభి వందనాలు తెలిపారు. రేపు జరగబోయే సింగరేణి స్ట్రక్చర్ సమావేశంలో కార్మికుల సొంతింటి కల సహకారం కొరకు గుంతెత్తెల తాము ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు.

# కుప్పకూలిన కలెక్టరేట్ గదిపై కప్పు



**ఆదిలాబాద్ మహా :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి కలెక్టరేట్ భవన సముదాయంలోని ఓ బ్లాక్ పైకప్పు కుప్పకూలిపోయింది. పాత భవనంలో కలెక్టర్ కార్యాలయంలోని పలు శాఖలు పనిచేస్తున్నాయి. సుమారు 70 ఏళ్ల క్రితం నిర్మించిన కట్టడం కావడంతో వర్షానికి తడిచి పైకప్పు భారీ శబ్ధంతో ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ శబ్ధానికి అక్కడ పక్కనే ఉన్నవారు బయటకు పరుగులు తీసారు. కొన్ని పెచ్చులు కార్యాలయం ఆవరణలో ఉన్న ఫైల్స్ ర్యాకులపై పడడంతో అందులోని ఫైల్ సైతం ధ్వంసమయ్యాయి. సమయానికి సిబ్బంది , సందర్శకులు ఎవరూ లేక పోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. జిల్లా పర్యటనలో ఉన్న ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో రివ్యూ మీటింగ్ కు వచ్చే సమయానికి కొద్ది ముందు ఈ ప్రమాదం చోటుచేసుకుంది. సాయంత్రం సమయం కావడంతో కార్యాలయం సిబ్బంది, జనం ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.



# తెలుగు ఇండస్ట్రీకి హీరోయిన్లు కావలెను





తెలుగు ఇండస్ట్రీకి హీరోయిన్లు కావాలెను అనేది నెవర్ ఎండింగ్ ఇష్యూ..! ఎంతమంది హీరోయిన్లు వచ్చినా కూడా ఇంకా కావాలి కావాలి అంటూనే ఉంటారు మన దర్శక నిర్మాతలు. కృతి శెట్టి కనబడకుండా పోయాక.. శ్రీలీల జోరు తగ్గిపోయాక.. భాగ్యశ్రీ సైతం స్లో అయ్యాక.. మళ్లీ కొత్తందాల కోసం వేట సాగిస్తున్నారు మేకర్స్. మరి వాళ్ల ఆశ తీరేదెప్పుడు..? కొత్తమ్మాయిలు రావడం కాదు.. వచ్చిన వాళ్లు సక్సెస్ అయినపుడే హీరోయిన్ల కష్టాలకు కనీసం కామా అయినా పడుతుంది. ఇప్పుడిదే జరుగుతుంది. మిస్టర్ బచ్చన్‌తో ఎంట్రీ ఇచ్చిన భాగ్యశ్రీ బోర్సే.. మీడియం రేంజ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ అయిపోయారిప్పుడు. రామ్ పోతినేని ఆంధ్రాకింగ్ తాలూక, దుల్కర్ సల్మాన్ కాంతా సినిమాల్లో నటిస్తున్నారీమే. ప్రభాస్, హను రాఘవపూడి సినిమాతో పరిచయమవుతున్న ఇమాన్వి ఇస్మాయిల్ గురించి చర్చ బాగానే జరుగుతుంది. ఈ సినిమా విడుదలకు ముందే ఇమాన్వికి ఆఫర్స్ వస్తున్నాయి. ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ డ్రాగన్ సినిమాతో రుక్మిణి వసంత్ టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. ఈ మధ్యే మదరాసిలో నటించారు రుక్మిణి. ప్రస్తుతం ఈమె బాగానే ట్రెండ్ అవుతున్నారు. ప్రదీప్ రంగనాథన్ డ్రాగన్ తర్వాత కయాదు లోహర్ పేరు బాగానే వినిపిస్తుంది. విశ్వక్ సేన్, అనుదీప్ కాంబోలో వస్తున్న ఫంకీలో నటిస్తున్నారు. ప్రభాస్ రాజా సాబ్‌తో మాళవిక మోహనన్ పరిచయం అవుతున్నారు. కన్నడ బ్యూటీ ఆషికా రంగనాథ్ కూడా రవితేజ, కిషోర్ తిరుమల సినిమాతో పాటు విశ్వంభరలో నటిస్తున్నారు. మొత్తానికి ఈ బ్యూటీస్ అంతా క్లిక్ అయితే కొన్నాళ్ల పాటు హీరోయిన్ కష్టాలు తీరిపోయినట్లే.



## తమ్ముడి భార్య కేసు.. హీరోయిన్ హన్సికకు షాక్..!

హీరోయిన్ హన్సిక సినిమాల కంటే వ్యక్తిగత వివాదాలతోనే వార్తల్లో నిలుస్తోంది. ఇటీవలే ఆమె తన భర్తతో విడిపోతోందంటూ రూమర్స్ గట్టిగానే వినిపించాయి. తన ఇన్‌స్టా అకౌంట్ నుంచి హన్సిక పెళ్లి ఫోటోలు, వీడియోలు డిలీట్ చేయడంతో రూమర్స్ మొదలయ్యాయి. అంతేకాకుండా సోహెల్‌కు రెండో పెళ్లి కావడంతోనే వీరిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయని మరో టాక్ వినిపించింది. అయితే ఇవన్నీ చూస్తుంటే తనకు నవ్వొస్తుందని హన్సిక కొట్టిపారేసింది. ఈ సంగతి అటుంచితే గతంలో హన్సికతో ఆమె తల్లి జ్యోతిలపై సోదరుడి భార్య ముస్కాన్ గృహ హింస కేసు పెట్టారు. తనను వేధింపులకు గురి చేశారని బుల్లితెర నటి ముస్కాన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ కేసులో ఇప్పటికే హన్సిక, ఆమె తల్లికి ముంబయి సెషన్స్ కోర్ట్ బెయిల్ మంజూరు చేసింది. కానీ ఈ కేసును క్వాష్ చేయాలంటూ హన్సిక బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా హన్సిక పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఆమె విజ్ఞప్తిని తిరస్కరించింది. హన్సిక దాఖలు చేసిన పిటిషన్ బాంబే హైకోర్టు కొట్టిపారేసింది. దీంతో ఈ కేసులో నిరాశే ఎదురైంది. కాగా.. హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ.. టీవీ నటి ముస్కాన్ జేమ్స్‌ను 2020లో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో 2022లో విడిపోవాలని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో హన్సికతో పాటు సోదరుడు ప్రశాంత్, తల్లి జ్యోతిలపై ముస్కాన్ ఫిర్యాదు చేసింది.

## తేజ నుంచి చాలా నేర్చుకున్నా...

'నా తొలి చిత్రం అశోకవనంలో అర్జున కళ్యాణం తర్వాత ఒక మంచి క్యారెక్టర్ కోసం చూస్తున్నప్పుడు 'మిరాయ్' అవకాశం వచ్చింది. అద్భుతంమైన కథ. నా క్యారెక్టర్ చాలా నచ్చింది. వెంటనే ఓకే చెప్పేశాను. ఈ చిత్రంలోని యాక్షన్ అడ్వంచర్ ఆడియన్స్ గొప్ప అనుభూతిని ఇస్తుంది' అని అన్నారు హీరోయిన్ రితీకా నాయక్. హనుమాన్ తర్వాత తేజ సజ్జ నటించిన తాజా మూవీ 'మిరాయ్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మంచు మనోజ్ విలన్‌గా నటించారు. సెప్టెంబర్ 12న ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరోయిన్‌గా రితీకా నాయక్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ సినిమా కోసం చాలా ఎక్సయిటెడ్ గా ఉన్నాను. చాలా హార్డ్ వర్క్ చేసి సినిమా చేశాం. ముఖ్యంగా తేజ చాలా కష్టపడ్డాడు. షూటింగ్ సమయంలో ఆయనకు చాలా గాయాలు అయ్యాయి. కొన్నిసార్లు అనారోగ్యం కూడా చేసింది. అయినప్పటికీ ఆయన కరెక్ట్ టైం కి సెట్ లో ఉండేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. మనోజ్ చాలా పవర్ఫుల్ క్యారెక్టర్ లో కనిపిస్తారు. ఆఫ్ స్క్రీన్ ఆయన చాలా ఫన్ ఫుల్ గా ఉంటారు. చాలా స్వీట్ పర్సన్. ఈ సినిమాలో దాదాపు 80% లైవ్ లొకేషన్స్ లో షూట్ చేశాం. ప్రతి రియల్ టైమ్ లొకేషన్స్ లోకి వెళ్లడం వెరీ చాలెంజింగ్. అయితే మా టీమ్ అందరూ చాలా సపోర్ట్ చేశారు. వారి సపోర్ట్ తో జర్నీ చాలా అద్భుతంగా జరిగింది. కార్తీక్ సినిమాని చాలా అద్భుతంగా తీశారు. ఆయనతో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందాన్నిచ్చింది. కథలో ప్రాధాన్యత ఉన్న అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంది. పెర్ఫార్మెన్స్ కి స్కోప్ ఉండే అన్ని రకాల పాత్రలు చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ప్రస్తుతం వరుణ్ తేజ్ తో ఒక సినిమా చేస్తున్నాను. అలాగే ఇంకొన్ని ప్రాజెక్ట్స్ కూడా రెడీగా ఉన్నాయి.





## సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమా.. రొమాంటిక్ టీజర్ చూశారా?

'తెలుసు కదా' సినిమా నుంచి క్లాసిక్ టీజర్ విడుదలైంది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటిస్తున్న రొమాంటిక్ డ్రామా చిత్రంలో హీరోయిన్‌గా రాశీ ఖన్నా, శ్రీనిధి శెట్టి నటిస్తున్నారు. స్టైలిస్ట్ నీరజ కోన దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్, కృతీ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమా అక్టోబరు 17న విడుదల కానుంది. డీజే టిల్లు, టిల్లు స్క్వేర్' వంటి హిట్ చిత్రాల తర్వాత ఆయన నటించిన మూవీ జాక్ నిరుత్సాహపరిచింది. దీంతో 'తెలుసు కదా' మూవీపైనే ఆయన ఆశలు పెట్టుకున్నారు. ఇందులో వైవా హర్ష కీలక పాత్రలో నటించారు. తమన్ సంగీతం అందించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com